
బీసీ డిక్లరేషన్‌ను విడుదల చేస్తున్న చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్,అచ్చెన్నాయుడు, యనమల, రవీంద్ర తదితరులు

పోటెత్తిన జనం


పెదకాకాని: టీడీపీ, జనసేన చేపట్టిన జయహో బీసీ సభకు జనం పోటెత్తారు. జాతీయ రహదారికి ఇరువైపులా వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. హైవే నుంచి నాగార్జున రైల్వే హాల్ వరకు సుమారు రెండు కిలోమీటర్ల పొడవునా జనసంద్రంగా మారింది. జాతీయ రహదారిపై కంతేరు అడ్డరోడ్డు నుంచి టోల్‌గేట్ వరకు ట్రాఫిక్ స్తంభించిపోయింది. దీంతో ప్రజలు హైవేపైనే వాహనాలు దిగి సభా ప్రాంగణం వద్దకు నడుచుకుంటూ వచ్చారు.

మంగళగిరి బీసీలకు హామీలు

జయహో బీసీ సభ వేదికగా చంద్రబాబును మంగళగిరి ప్రజల తరఫున లోకేశ్ కొన్ని హామీలు అడిగారు. దీంతో చంద్రబాబు స్పందించి హామీ ఇచ్చారు. మంగళగిరిలో అటవీ భూముల్లో ఉండే ప్రతీ ఒక్కరికి పూర్తి హక్కులు కల్పిస్తూ ఇళ్ల పట్టాలు ఇస్తామన్నారు. పేదలకు 20 వేల టిడ్కో ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. మంగళగిరి చేనేతకు ప్రపంచ స్థాయి గుర్తింపు వచ్చే విధంగా చేస్తామని, ఆదాయం పెంచుతామన్నారు. టాటా సంస్థ భాగస్వామ్యంతో చేనేత శాల పెట్టి ఆదాయం రెట్టింపు చేస్తామన్నారు. స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు, తాడేపల్లి పరిధిలో యూ-1 జోన్ ఎత్తేస్తామన్నారు.



బీసీల.. జయహో





జయహో.. బీసీ నినాదం మారుమోగింది. 153 కులాలతో 56 సాధికార కమిటీలు ఏర్పాటు చేసి అభిప్రాయాలు సేకరించిన అనంతరం రూపొందించిన టీడీపీ, జనసేన ఉమ్మడి బీసీ డిక్లరేషన్‌పై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. గుంటూరు సమీపంలో మంగళవారం జరిగిన బీసీ డిక్లరేషన్ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాది మంది తరలి వచ్చారు. ఏపీఎస్‌ఆర్‌టీసీ బస్సులు ఇవ్వకుండా వైసీపీ ప్రభుత్వం అడ్డంకులు కల్పించినా ప్రైవేటు వాహ నాలు, తెలంగాణ ఆర్‌టీసీ బస్సుల ద్వారా లక్షలాదిగా ప్రజలు సభకు తరలి వచ్చారు. ఎండని ఏమాత్రం లెక్క చేయ లేదు. సభ ప్రారంభమైనప్పటి నుంచి ముగిసే వరకు ఉత్సాహాన్ని ప్రదర్శించారు. బీసీలను జగన్‌రెడ్డి ఊచకోత కోశాడని చంద్రబాబు, వైసీపీ పాలనలో బీసీలకు జరిగిన అన్యాయాన్ని సూటీగా, స్పష్టంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెప్పారు. బీసీలపై జగన్ ప్రభు త్వం చేసిన హత్యాకాండలు గురించి నేతలు వివరిస్తున్నప్పుడు సభకు హాజరైన వారిలో పలువురు రగలిపోయారు.


ట్రాక్టర్‌పై తరలివచ్చిన మహిళలు

- వర్సిటీ ఎదుట జనసంద్రం
- రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన బీసీలు
- విజయవంతంగా బీసీ డిక్లరేషన్ సభ
- ఐక్యత చాటిన టీడీపీ - జనసేన శ్రేణులు

గుంటూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): గుంటూరు సమీపంలోని నాగార్జున యూనివర్సిటీ పరిసరాలు జయహో.. బీసీ నినాదం మారుమోగింది. బైబిల్ మిషన్ గ్రౌండ్ బీసీలతో నిండిపోయింది. సార్వత్రిక ఎన్నికల వేళ టీడీపీ- జనసేన కూటమి నిర్వహించిన బీసీ డిక్లరేషన్ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి లక్షలాది మంది వెనుకబడిన తరగతుల వర్గాలు తరలివచ్చాయి. బీసీలు అంటే బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కాదు.. బ్యాక్‌బోన్ క్లాసెస్ అని నిరూపిస్తామని నేతలు స్పష్టం చేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో బీసీలపై జరిగిన దాడులను రెండు పార్టీల నేతలు తమ ప్రసంగాల్లో కళ్లకు కట్టారు. బీసీలను జగన్‌రెడ్డి ఊచకోత కోశాడని చంద్రబాబు అన్నారు. మాచర్లలో చంద్రయ్యని చంపే ముందు జై జగన్ అంటే వది లేస్తామన్నా జై టీడీపీ... జైచంద్రబాబు అనడంతో ఆయన్ని హతమార్చారన్నారు. ఇలాంటివి ఏ విధంగా మరిచిపోగలమన్నారు. ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్య అనే టీడీపీ నాయకుడిని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి దారుణంగా చంపించాడని, అయినా ఆయనకు ఎమ్మెల్యే సీటు ఇచ్చారన్నారు. బీసీలంటే తన పల్లకీని మోసే బోయిలని జగన్ భావిస్తున్నాడన్నారు. జగన్ అధికారంలోకి వస్తూనే ఇసుక లేకుండా చేసి బీసీలను కోలుకోలేని దెబ్బ తీశాడని జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలిపారు. వడ్డెరలకు పనులు లేకుండా చేసి వారికి జీవనోపాధి లేకుండా ఇబ్బంది పెట్టాడని చెప్పారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో నూ బీసీలకు పనులు దక్క కుండా తనకు చెందిన బడా సంస్థకు దక్కేలా చేసుకున్నాడన్నారు. ఇసుక, ఇతర గనులనూ కూడా సొంత మనుషులకు కట్ట బెట్టుకున్నాడన్నారు. అన్యాయం గురించి ప్రశ్నించినందుకు పలువురు బీసీలను హతమార్చారని వివరించారు. ఏ తప్పు చేయకపోయిన అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర వంటి వారిని జైలులో పెట్టించాడని, అక్రమ కేసులు బనాయించాడని చెప్పారు. అలానే పదోతరగతి విద్యార్థి తన సోదరిని వేధిస్తున్నందుకు ప్రశ్నించాడని పెట్రోలు పోసి నిప్పంటించి తగలబెట్టి హత్య చేసిన తీరు దారుణమని లోకేశ్ తెలిపారు. బాధిత కుటుంబాలను తన తల్లి భువనేశ్వరి ఆదుకుంటున్నారని లోకేశ్ చెప్పినప్పుడు చప్పట్లు కొట్టి హర్షధ్వానాలు చేశారు.



తెలంగాణ నుంచి ప్రత్యేక బస్సుల్లో

ఏపీ ప్రభుత్వం జయహో బీసీ సభకు ఆర్టీసీ బస్సులను కేటాయించకపోవడంతో ప్రత్యామ్నాయంగా తెలంగాణ ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసుకుని తిరువూరు తదితర నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో జనం తరలి వచ్చారు.



బీసీల వెన్ను విరిచిన సైకో

- 300 మంది హత్య.. 26 వేల మందిపై కేసులు
- జయహో బీసీ సభలో నారా లోకేశ్

మంగళగిరి సిటీ: 'బీసీలంటే బలహీన వర్గాలు కాదు.. బీసీ అంటే ఒక భరోసా, ఒక బాధ్యత, ఒక భవిష్యత్. ఎంతో మంది బీసీ యువకులకు రాజకీయ అవకాశమిచ్చిన ఘనత ఎన్టీఆర్‌దే. ఆ తర్వాత అన్ని రంగాల్లో బీసీలను ప్రోత్సహిస్తూ వారి సంక్షేమం కోసం చంద్రబాబు పాటుపడుతున్నారు. కానీ, సైకో జగన్ సీఎం అయ్యాక బీసీల వెన్నువిరిచి రాజకీయాలకు, రాజ్యాంగ బద్ధమైన పదవులకు బీసీలను దూరం చేస్తున్నారు..' అని జయహో బీసీ సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తెలిపారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానిక సంస్థల్లో పది శాతం రిజర్వేషన్లు తగ్గించి 16 వేల మంది బీసీలను పదవులకు దూరం చేశారన్నారు. బీసీలకు చెందిన 8 వేల ఎకరాల ఎసైన్డ్ భూములను వెనక్కి తీసుకున్న పార్టీ వైసీపీ అన్నారు. ఆదరణ పథకాన్ని రద్దు చేయడంతోపాటు రూ.75 వేల కోట్ల బీసీ సబ్‌ప్లాన్ నిధులను దారిమళ్లించారని ఆరోపించారు. 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ నేతలు ఏ కార్పొరేషన్‌కు కూడా కనీసం ఒక్క రూపాయి కేటాయించలేదన్నారు. చైర్మన్లు కూర్చోడానికి కుర్చీలు కూడా లేవని తెలిపారు. జగన్ అధికారంలోకి వచ్చాక 300 మంది బీసీలను పొట్టన పెట్టుకున్నారన్నారు. 26 వేల మందిపై తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపిందన్నారు. ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, ఎంపీ సింగరి సంజీవ్‌కుమార్, పార్థసారధి మాటలను బట్టి వైసీపీలో బీసీల పరిస్థితి ఏమిటో అర్థమవుతుందని తెలిపారు. చేనేతల ఆదాయం రెట్టింపు చేసేందుకు చర్యలు తీసుకున్నామని, ఆ ప్రాజెక్టును రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని కోరారు. 53 వేల మెజార్టీతో గెలిచి మంగళగిరి సీటును అప్పగిస్తానని ఈ సందర్భంగా లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు.

ముందుకొచ్చిన లోకేశ్

బీసీ డిక్లరేషన్ సభని రాష్ట్రంలో ఎక్కడ నిర్వహించాలా అని అంత తర్జనభర్జన పడుతున్న సమయంలో మంగళగిరి టీడీపీ అభ్యర్థి నారా లోకేశ్ ముందుకొచ్చి తన నియోజకవర్గం మంగళగిరి వద్ద సభ ఏర్పాటు చేస్తామని చెప్పారు. తక్కువ సమయం అయినా శరవేగంగా ఏర్పాట్లు చేయించారు. భారీ ఏర్పాట్లతో పాటు సభను ఘనంగా నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం నుంచే సభకు వివిధ జిల్లాల నుంచి బీసీలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.


హాజరైన బీసీ నాయకులు

డిక్లరేషన్‌పై.. హర్షధ్వానాలు

జయహో... బీసీ బహిరంగ సభలో విడుదల చేసిన బీసీ డిక్లరేషన్ లో పొందుపరిచిన 10 హామీలపై బీసీల నుంచి విశేష స్పందన లభిస్తోన్నది. బీసీలలో అందరికీ మేలు కలిగేలా ఎంతో కసరత్తు చేసి రూపొందించిన డిక్లరేషన్‌పై ఆ వర్గాల నుంచి హర్షధ్వానాలు వ్యక్తమౌతోన్నాయి. చేతివృత్తులు, విద్యార్థులకు ఎంతో భరోసని కల్పిస్తోన్నది. పారిశ్రామిక ప్రోత్సాహకాల వల్ల కొత్త పరిశ్రమలు ఏర్పాటై ఉపాధి అవకాశాలు పుష్కలంగా అందుబాటులోకి వస్తాయని పలువురు విశ్లేషిస్తున్నారు. గత ఎన్నికల్లో బీసీలు చాలామంది వైసీపీకి అండగా నిలవడంతో ఆ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకొన్నది. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను అణగదొక్కడం, దాడుల తో ఆ వర్గాలు ఇప్పటికే వైసీపీకి దూరమయ్యాయి. తాజాగా మంగళ వారం టీడీపీ - జనసేన కూటమి ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌తో వైసీపీకి ఆయా వర్గాలు పూర్తిగా దూరమయ్యే పరిస్థితి ఉత్పన్నమైంది. బీసీ డిక్లరేషన్‌లో తొలి హామీ 50 సంవత్సరాలకే పింఛన్ అమలు. అంతేకాకుండా నెలకు రూ.4 వేలకు పెంపు. దీని వల్ల లక్షలాది మంది బీసీలకు ఆర్థికంగా ఉపశమనం కలుగుతుంది. అభద్రతాభావంలో ఉన్న బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తామన్న హామీ కొండంత భరోసాని కల్పిస్తోన్నది. బీసీ సబ్‌ప్లాన్ ద్వారా 5 ఏళ్లలో రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తామని చంద్రబాబు ప్రకటించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమౌతున్నది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్‌ని వైసీపీ ప్రభుత్వం 34 నుంచి 24 శాతానికి తగ్గించింది. దీని వలన 16,800 మంది పదవులకు దూరమయ్యారు. తాము అధికారంలోకి వచ్చా 34 శాతం రిజర్వేషన్లను పునరుద్ధరిస్తామని డిక్లరేషన్‌లో పొందుపరిచారు. చట్టసభల్లోనూ బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామన్నారు. తక్కువ జనాభాతో ఎన్నికల్లో పోటీ చేయలేని వర్గాలకు కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పిస్తామన్నారు. బీసీ కార్పొరేషన్ల పేరిట జగన్ అవమానించగా జనాభా ప్రాతిపదికన కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు. ఆదరణ లాంటి 30 పథకాలు పునరుద్ధరించి రూ.5 వేల కోట్ల విడుదల. మండల/నియోజకవర్గ కేంద్రాల్లో కామన్ వర్క్‌షెడ్‌లు, ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాటు, పారిశ్రామిక ప్రోత్సాహకాలను పునరుద్ధరిస్తామన్నారు. చట్టబద్ధంగా కులగణన నిర్వహించి బీసీలకు దక్కాల్సిన నిధులు కేటాయిస్తామన్నారు. చంద్రన్న బీమా రూ.10 లక్షలతో పునరుద్ధరణ. పెళ్లి కానుక రూ. 50 వేల నుంచి లక్షకు పెంచుతామన్నారు. శాశ్వత కులధ్రువీకరణ పత్రాలు అందించి తరచుగా దరఖాస్తు చేసుకునే పరిస్థితి లేకుండా చూస్తామన్నారు. విద్యా పథకాలన్నీ బీసీలకు పునరుద్ధరించేందుకు చంద్రబాబు హామీ ఇచ్చారు. స్టడీ సర్కిల్, విద్యోన్నతి పథకాల పునరుద్ధరణ ద్వారా బీసీ విద్యార్థులు త్వరితగతిన ఉద్యోగాలు పొందేలా చేస్తామన్నారు. బీసీ భవనాలు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలను ఏడాదిలో పూర్తి చేస్తామని చెప్పారు.

యువత నైపుణ్యాలు పెంచుకోవాలి

కెరీర్ ఇన్ డిజైన్‌పై అవగాహనలో కలెక్టర్

నరసరావుపేట రూరల్, మార్చి 5: రోజురోజుకు పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు, యువత అన్నిరంగాల్లో నైపుణ్యాలను పెంపొందించు కోవాలని కలెక్టర్ శివశంకర్ తెలిపారు. కెరీర్ ఇన్ డిజైన్‌పై కలెక్టరేట్‌లోని ఎస్‌ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్‌హాల్‌లో యువతకు అవగాహన కల్పించారు. ఫుట్వేర్ డిజైన్, డెవలప్మెంట్ ఇండస్ట్రీ, మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సహకారంతో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులు, యువత డిజైనింగ్ రంగంలో వివిధ అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. యానిమేషన్, మీడియా, ఆర్కిటెక్చర్, ఇండస్ట్రియల్ డిజైన్, హ్యూమన్ కంప్యూటర్ డిజైన్, లోగోస్ ఆఫ్‌సిన్ బోర్డ్, క్లాస్ రూం అసైన్మెంట్స్, విజువల్ డిజైనింగ్, గ్రాఫిక్ వర్క్, ఫ్యాషన్ డిజైనింగ్, ఇంటీరియర్ డిజైనింగ్, మల్టీ పబ్లికేషన్ డిజైన్స్ వంటి అంశాలపై యువతకు అవగాహన కల్పించారు.


అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ శివశంకర్

తిరునాళ్లకు.. సంసిద్ధం

- 8న కోటప్పకొండ తిరునాళ్ల
- విస్తృత ఏర్పాట్లు చేస్తున్న అధికారులు
- ఉచిత, శీఘ్ర, ప్రత్యేక దర్శనాలకు క్యూలైన్‌లు

6లో.

తుది దశలో స్వాగత ద్వారం పనులు




కొండ దిగువున బారికేడ్ల నిర్మాణం


కోటప్పకొండ చేరిన సాగర్ జలాలు

The Anant Fellowship 2024-25

Description: The Anant Fellowship 2024-25 is an opportunity offered by Anant National University (India's First DesignX University) for undergraduate degree holders in any discipline. This global, year-long postgraduate programme prepares and empowers individuals to become solutionaries who can design, build, and preserve equitable built environments.

SCHOLARSHIP ALERT

Eligibility: Open for undergraduate degree holders in any discipline who demonstrate a commitment to improving the built environment. Applicants must possess a strong academic record and extracurricular achievements.
Prizes & Rewards: Up to 100% of the tuition fee and other benefits. **Last Date to Apply:** 31-07-2024
Application mode: Online applications only
Short Url: www.b4s.in/aj/TAFM1

British Council Scholarship for Women in STEM 2024

Description: British Council Scholarship for Women in STEM 2024 is an opportunity offered by the British Council in partnership with UK universities for females pursuing postgraduate degrees in Science, Technology, Engineering, and Mathematics (STEM) fields at selective universities in the UK.
Eligibility: • Open for females from a specific country participating in the program.
• Applicants must hold a bachelor's degree in STEM subject and have secured admission to a pre-selected postgraduate program at a participating UK university.
• Applicants must demonstrate a need for financial support/socio-economic need.
• Applicants must meet the English language proficiency requirements for postgraduate study in the UK.
Prizes & Rewards: Full tuition fees, living stipend and other benefits. **Last Date to Apply:** 30-04-2024
Application mode: Online applications only
Short Url:www.b4s.in/aj/BCSM1

Teach for India Fellowship 2024

Description: Teach for India Fellowship 2024 is an opportunity offered by Teach For India (a non-profit organisation) to young graduates from universities and workplaces to serve as full-time teachers for children belonging to underserved communities. Under this fellowship, the selected fellows will explore the leadership knowledge, skills, and mindset required in the movement for educational equity.
Eligibility: Open for Indian citizens or Overseas Citizens of India (OCI) who have completed graduation by June/July 2024. Applicants must be applying for the first time for the 2024 Fellowship cohort (since July 2023).
Prizes & Rewards: A monthly stipend of ?23,040 and other benefits. **Last Date to Apply:** 17-03-2024
Application mode: Online applications only
Short Url:www.b4s.in/aj/TFIF2

buddy4study.com

దిక్సూచి DIKSUCHI

భోపాల్ 'స్పా'లో పీజీ

భోపాల్‌లోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్(స్పా)- ఫుల్ టైం పీజీ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఒక్కో ప్రోగ్రామ్ వ్యవధి రెండేళ్లు. సీడ్ వ్యాలిడ్ స్కోర్, సీసీఎంటీ(గేట్ స్కోర్), డైరెక్ట్ అడ్మిషన్ కేటగిరీల్లో అడ్మిషన్స్ నిర్వహిస్తారు. నిర్దేశించిన ప్రకారం సంస్థ నిర్వహించే ఎంట్రెన్స్ టెస్ట్ రాయాల్సి ఉంటుంది. అభ్యర్థులు గరిష్ఠంగా రెండు ప్రోగ్రామ్‌లకు అప్లయ్ చేసుకోవచ్చు. సీడ్ 2024/గేట్ 2024 స్కోర్ ఉన్నవారికి ఇన్‌స్టిట్యూట్ పీజీ స్కాలర్‌షిప్ లభిస్తుంది.

పీజీ ప్రోగ్రామ్‌లు

- మాస్టర్ ఆఫ్ ఆర్కిటెక్చర్(కన్జర్వేషన్/ల్యాండ్‌స్కేప్/అర్బన్ డిజైన్)
- మాస్టర్ ఆఫ్ కన్జర్వేషన్
- మాస్టర్ ఆఫ్ ల్యాండ్‌స్కేప్ డిజైన్
- మాస్టర్ ఆఫ్ ప్లానింగ్(అర్బన్ అండ్ రీజనల్ ప్లానింగ్/ ఎన్విరాన్‌మెంటల్ ప్లానింగ్/ ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ అండ్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్)
- మాస్టర్ ఆఫ్ డిజైన్



అర్హత వివరాలు

● బీఆర్క్/బీప్లాన్/(బీఈ/ బీటెక్)(సివిల్ ఇంజనీరింగ్) పూర్తిచేసినవారు అన్ని ప్రోగ్రామ్‌లకూ దరఖాస్తు చేసుకోవచ్చు. మాస్టర్ ఆఫ్ ఆర్కిటెక్చర్(ల్యాండ్‌స్కేప్), మాస్టర్ ఆఫ్ ల్యాండ్‌స్కేప్ డిజైన్ ప్రోగ్రామ్‌లకు (బీఎస్సీ+ఎమ్మెస్సీ)(హార్టికల్చర్/అగ్రికల్చర్/ఫారెస్ట్రీ/ఎకాలజీ/బోటనీ/జువాలజీ/జియాలజీ/జియోమార్ఫాలజీ); మాస్టర్ ఆఫ్ ఆర్కిటెక్చర్(కన్జర్వేషన్), మాస్టర్ ఆఫ్ కన్జర్వేషన్ ప్రోగ్రామ్‌లకు ఎంఏ(హిస్టరీ/కల్చరల్ స్టడీస్/హెరిటేజ్ స్టడీస్/ఆంత్రోపాలజీ)/(ఎంఏ/ఎమ్మెస్సీ/పీజీ డిప్లొమా)(మ్యూజియాలజీ/ఆర్కి యాలజీ)/అయిదేళ్ల ఇంటిగ్రేటెడ్ డిగ్రీ(లా-హెరిటేజ్ లా); మాస్టర్ ఆఫ్ ప్లానింగ్‌లో అర్బన్ అండ్ రీజనల్ ప్లానింగ్ స్పెషలైజేషన్‌కు (ఎంఏ/ ఎమ్మెస్సీ) (జాగ్రఫీ/ ఎకనామిక్స్)/ఎంఏ సోషియాలజీ, ఎన్విరాన్‌మెంట్ ప్లానింగ్ స్పెష లైజేషన్‌కు (ఎంఏ/ఎమ్మెస్సీ)(జాగ్రఫీ/ఎకనామిక్స్/ సోషియాలజీ)/ఎమ్మెస్సీ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ఇంటిగ్రేటెడ్ డిగ్రీ(లా-ఎన్విరాన్‌మెంటల్ లా/జనరల్ లా); ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ అండ్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్‌కు (ఎంఏ/ఎమ్మెస్సీ)(జాగ్రఫీ/ఎకనామిక్స్)/ఎమ్మెస్సీ(స్టాటిస్టిక్స్/ఆపరేషన్స్ రీసెర్చ్/ఎకనామెట్రిక్స్) ఉత్తీర్ణులు కూడా అప్లయ్ చేసుకోవచ్చు. ఎండిజైన్ ప్రోగ్రామ్‌నకు బీడిజైన్ పూర్తిచేసినవారు, బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ (విజువల్ కమ్యూనికేషన్) ఉత్తీర్ణతతోపాటు ఏడాది అనుభవం ఉన్నవారు, మాస్టర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్(విజువల్ కమ్యూనికేషన్) ఉత్తీర్ణులు కూడా అర్హులే.

డిగ్రీ స్థాయిలో ప్రథమ శ్రేణి మార్కులు తప్పనిసరి.

- దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 1
- ఎంట్రెన్స్ టెస్ట్ తేదీ: మే 15న
- వెబ్‌సైట్: www.spab-hopal.ac.in

'దిక్సూచి' వెబ్ పేజీలో.. సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్‌ఎల్ https://ejyothy.com/fRWCDmbలో చదవండి.

సమ్మర్ ఇంటర్న్‌షిప్

◆ ఐఐటీ తిరుపతి

తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ)- సమ్మర్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ప్రోగ్రామ్ వ్యవధి రెండు నెలలు. ఇది మే 15 నుంచి ప్రారంభమౌతుంది. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత వసతి సౌకర్యం కల్పిస్తారు.

విభాగాలు

● కెమికల్ ఇంజనీరింగ్, కెమిస్ట్రీ, సివిల్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, మేథమెటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్, మెకానికల్ ఇంజనీరింగ్, ఫిజిక్స్

అర్హత

గుర్తింపు పొందిన కళాశాల నుంచి బీఈ/బీటెక్/ బీఎస్సీ/ఎమ్మెస్సీ/బీఏ/ఎంఏ ప్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

స్టయిపెండ్

ప్రతి విభాగంలో మొదటి అయిదు స్థానాల్లో ఉన్న వారికి ఒక్కొక్కరికి నెలకు రూ.5,000 స్టయిపెండ్ ఇస్తారు.

- దరఖాస్తు ఫీజు లేదు
- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 31
- సమ్మర్ ఇంటర్న్‌షిప్ 2024: మే 15 నుంచి జూలై 14 వరకు
- ఈ-మెయిల్: research@iittp.ac.in
- వెబ్‌సైట్: www.iittp.ac.in

◆ విశాఖ ఐఐపీఈ

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ(ఐఐపీఈ)- సమ్మర్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ 2024లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ప్రోగ్రామ్ వ్యవధి ఎనిమిది వారాలు. ఈ ప్రోగ్రామ్ మే 6 నుంచి ప్రారంభమౌతుంది. ఇందులో భాగంగా సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మేథమెటిక్స్ విభాగాల్లో రీసెర్చ్ వర్క్‌కు సంబంధించి అవగాహన కల్పిస్తారు. లైబ్రరీ, స్పోర్ట్స్, కంప్యూటర్ సెంటర్, ఇంటర్నెట్ తదితర సౌకర్యాలు కల్పిస్తారు. నిబంధనల ప్రకారం ప్రోగ్రామ్ పూర్తిచేసినవారికి సర్టిఫికెట్‌లు ప్రదానం చేస్తారు.

'ఫండింగ్ ఫ్రం ఎస్‌ఐపీ' కింద వర్క్ చేసినవారికి, సంస్థలో ప్రాజెక్ట్ వర్క్ చేసినవారికి ఇంటర్న్‌షిప్ పూర్తయ్యాక నిబంధనల ప్రకారం రూ.10,000ల స్టయిపెండ్ ఇస్తారు.

విభాగాలు: బయోసైన్సెస్/బయోటెక్నాలజీ/బయోఇన్ఫర్మాటిక్స్, కెమికల్ ఇంజనీరింగ్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎర్త్ సైన్సెస్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, మేథమెటిక్స్, మెకానికల్ ఇంజనీరింగ్, పెట్రోలియం ఇంజనీరింగ్

అర్హత: ప్రస్తుతం బీఈ/బీటెక్ ఆరో సెమిస్టర్, ఎంఎస్/ఎమ్మెస్సీ/ఎంటెక్ రెండో సెమిస్టర్, ఎంటెక్ డ్యూయెల్ డిగ్రీ ఎనిమిదో సెమిస్టర్, ఎమ్మెస్సీ డ్యూయెల్ డిగ్రీ ఎనిమిదో సెమిస్టర్ చదువుతున్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. బ్యాక్‌లాగ్స్ ఉన్న అభ్యర్థులు దరఖాస్తుకు అనర్హులు. పదోతరగతి, ఇంటర్ స్థాయిల్లో కనీసం 65 శాతం మార్కులు ఉండాలి. ఐఐటీలు, ఐసర్‌లు, నైసర్, ఐఐఈఎస్‌టీ, ఐఐఎస్సీ, సీఎఫ్‌టీఐ, నిట్ సంస్థల అభ్యర్థులకు డిగ్రీ స్థాయిలో కనీసం 7.5 సీజీపీఏ ఉండాలి. ఇతర కళాశాలల్లో చదివే అభ్యర్థులకు కనీసం 8.5 సీజీపీఏ ఉండాలి.



ఎంపిక: అకడమిక్ మెరిట్, రీసెర్చ్ అనుభవం, అవార్డులు, ప్రపోజ్‌డ్ వర్క్, రికమండేషన్ లెటర్స్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

- దరఖాస్తు ఫీజు: రూ.500
- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 25
- ఎంపికైన అభ్యర్థుల లిస్ట్ విడుదల: ఏప్రిల్ 8న
- వెబ్‌సైట్: www.iipe.ac.in



ఒక రోజు పర్యటన నిమిత్తం సోమవారం సాయంత్రం చెన్నై వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీతో సీనియర్ నటి, నృత్య కళాకారిణి వైజయంతి మాల భేటీ అయ్యారు. ఈ విషయాన్ని తన ఎక్స్ ఖాతాలో పొందుపరుస్తూ వైజయంతి మాల భారతీయ చలనచిత్రసీమకు అందించిన సేవలు అజరామరం అని, ఇటీవలే కేంద్ర ప్రభుత్వం ఆమె సేవలను గుర్తించి అత్యున్నతమైన పద్మవిభూషణ్ అవార్డును ప్రకటించిందని ప్రధాని మోది పేర్కొన్నారు.

పోలీస్ కథల్లో విభిన్నం భీమ



'భీమ' కమర్షియల్ ప్యాక్డ్ మూవీ. నా పాత్రలో ప్రేమ, ఎమోషన్స్, రొమాన్స్.. ఇలా అన్ని అంశాలూ ఉంటాయి. సినిమా చూసి బయటకు వచ్చిన తర్వాత నా పాత్ర ప్రేక్షకుడి మనసులో నిలిచిపోతుందనే నమ్మకం ఉంది. ఈ కథలోని సెమీ ఫాంటసీ ఎలిమెంట్‌ను దర్శకుడు హర్ష చాలా అద్భుతంగా చూపించారు. ప్రతి యాక్షన్ సీన్‌లో ఎమోషన్ ఉంది. అది ప్రేక్షకులకు నచ్చుతుందనే నమ్మకం ఉంది' అని చెప్పారు హీరో గోపీచంద్. ఆయన హీరోగా నటించిన 'భీమ' చిత్రం ఈనెల 8న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలు పంచుకున్నారు.

● 'భీమ' జర్నీ ఎలా మొదలైందో చెబుతూ 'ఈ చిత్ర సహనిర్మాత శ్రీధర్ కొవిడ్ సమయంలో దర్శకుడు హర్షను పరిచయం చేశారు. ఆయన ఒక కథ చెప్పారు కానీ అలాంటి సమయంలో వద్దనిపించింది. అందుకే పోలీసుకి సంబంధించి ఏదైనా విభిన్నమైన కథ ఉంటే చెప్పమన్నా. ఎనిమిది నెలలు గ్యాప్ తీసుకుని ఈ కథ చెప్పారు. హీరో పాత్ర పేరు భీమ. ఈ కథకు అదే పేరు యాప్ట్ కనుక టైటిల్‌గా నిర్ణయించాం. భీమ క్యారెక్టరైజేషన్ నచ్చి అంగీకరించా' అన్నారు.'

● తమ సినిమాకీ, 'అఖండ' చిత్రానికీ పోలికలు లేవని అని స్పష్టం చేశారు. 'అఘోరాలు, కలర్ ప్యాటర్న్, మ్యూజిక్ వల్ల అలా అనిపించి ఉండవచ్చు. కానీ 'భీమ' పూర్తిగా డిఫరెంట్ స్టోరీ. అయినా 'అఖండ'తో పోలిస్తే మంచిదేగా' అని నవ్వేశారు గోపీచంద్.

● తన కొత్త సినిమాల గురించి చెబుతూ 'శ్రీను వైట్ల దర్శకత్వంలో చేస్తున్న సినిమా 30 శాతం పూర్తయింది. ప్రసాద్‌గారితో ఒక సినిమా ఉంటుంది. అలాగే యూవీ క్రియేషన్స్‌లో చేయబోయే చిత్రానికి కథ తయారవుతోంది' అన్నారు గోపీచంద్.

కంటెంట్ ఉంటే ఆదరణ ఉంటుంది

చదలవాడ శ్రీనివాసరావు



'కంటెంట్ ఉంటే ఏ సినిమా అయినా ప్రేక్షకులు ఆదరిస్తారు. నేను అందించిన 'బిచ్చగాడు' చిత్రంతో అది మరో సారి రుజువైంది. అందుకే ప్రజలకు మనసుకి హత్తుకొనే విధంగా, వాస్తవానికి దగ్గరగా 'రికార్డ్ బ్రేక్' చిత్రాన్ని తీశాను. కథ మీద నమ్మకంతో చాలా డబ్బు ఖర్చు పెట్టి తీసిన ఈ సినిమా ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుంది' అన్నారు సీనియర్ నిర్మాత శ్రీనివాసరావు. 'హెడ్ కానిస్టేబుల్ వెంకట్రామయ్య' చిత్రం తర్వాత ఆయన మళ్లీ దర్శకత్వం వహించిన 'రికార్డ్ బ్రేక్' చిత్రం ఈ నెల 8న విడుదల కానుంది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ 'ట్రైలర్ రిలీజ్ అయినప్పుడు ఎటువంటి రెస్పాన్స్ వచ్చిందో ఈ సినిమాను అందరికీ చూపించినప్పుడు అదే స్పందన వచ్చింది. ప్రీవ్యూ సమయంలో సినీ ప్రముఖులు ఇచ్చిన సూచనల మేరకు సినిమాను కొంత ట్రిమ్ చేశాం. దీని వల్ల సినిమాకు మరింత అందం వచ్చింది. ఈ సినిమాకు 'రికార్డ్ బ్రేక్' టైటిల్ యాప్ట్ అని అందరూ చెబుతున్నారు' అని ఆయన అన్నారు. 'ప్రస్తుతం ఉన్న హీరోలలో ఇటువంటి భారీ కాయం ఉన్న వారెవరూ లేరు. అందుకే కొత్త వారిని ఎన్నుకొని ఈ సినిమా తీశాం. సినిమాకు ఎంత అవసరమో అంత ఖర్చు పెట్టాం. అలాగే విజువల్ ఎఫెక్ట్ విషయంలోనూ రాజీ పడలేదు' అని చెప్పారు శ్రీనివాసరావు. 'హెడ్ కానిస్టేబుల్ వెంకట్రామయ్య' చిత్రం కొన్ని కేంద్రాల్లో బాగా ఆడినా , అప్పుడు వచ్చిన పెద్ద సినిమాలతో పోటీ పడలేకపోయింది. 'రికార్డ్ బ్రేక్' చిత్రం మాత్రం కచ్చితంగా అందరినీ అలరిస్తుంది. మంచి సినిమాగా నిలుస్తుంది. 'బిచ్చగాడు' చిత్రంలో హీరో తల్లి కోసం కష్టపడతాడు. 'రికార్డ్ బ్రేక్'లో బిడ్డల కోసం తల్లి ఏం చేసింది అని చెబుతున్నాం. పతాక సన్నివేశాలు అందరినీ ఆకట్టుకుంటాయి' అని చెప్పారాయన. 'నాకు ఎక్కువ థియేటర్లు అందుబాటులో ఉన్నా 'బిచ్చగాడు' సినిమాలా మొదట కొన్ని థియేటర్లలోనే విడుదల చేస్తున్నాం. ప్రేక్షకుల స్పందనను బట్టి థియేటర్ల సంఖ్య పెంచుతాం' అని చెప్పారు శ్రీనివాసరావు. 'రికార్డ్‌బ్రేక్' చిత్రాన్ని చూసి ప్రేక్షకులు తనకు పాస్ మార్కులు వేస్తే హాలీవుడ్ స్థాయిలో ఓ భారీ బడ్జెట్ చిత్రాన్ని అద్భుతమైన విజువల్ ఎఫెక్ట్‌తో తీస్తానని చదలవాడ శ్రీనివాసరావు ప్రకటించారు.

శరవేగంగా.. లగ్గం!



'భీమదేవరపల్లి బ్రాంచి' ఫేం రమేశ్ చెప్పాల దర్శకత్వంలో చిత్రీకరణ జరుపుకొంటోన్న చిత్రం 'లగ్గం'. సాయి రోనక్, ప్రగ్యా నగ్రా హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. రాజేంద్ర ప్రసాద్, రోహిణి, ఎల్ బి శ్రీరామ్, సప్తగిరి ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. వేణుగోపాల్ రెడ్డి నిర్మిస్తున్నారు. మంగళవారం, ఈ చిత్ర బృందం మీడియాతో ముచ్చటించింది. పెళ్లి కాన్సెప్ట్‌తో వచ్చిన సినిమాలన్నింటి కంటే ప్రత్యేకంగా ఈ చిత్రం ఉండబోతోందని నటుడు రాజేంద్రప్రసాద్ అన్నారు. తెలంగాణ పెళ్లిని కన్నుల విందుగా తెరకెక్కించామని, ప్రతీ ఒక్కరూ ఈ చిత్రం చూసి ఇందులోని సన్నివేశాల గురించి గొప్పగా మాట్లాడుకుంటారని ఈ చిత్ర దర్శకుడు రమేశ్ తెలిపారు. ఈ చిత్రం ప్రేక్షకులకు సరికొత్త ఎక్స్‌పీరియన్స్‌ను అందిస్తుందని..కొన్ని తరాలు గుర్తుంచుకునేలా ఉంటుందని నిర్మాత విశ్వాసం వ్యక్తం చేశారు.

వార్-2లో ఎన్టీఆర్ పాత్రపై క్లారిటీ..!



'ఆర్‌ఆర్‌ఆర్'తో పాన్‌ఇండియా స్టార్‌గా ఎదిగారు జూనియర్ ఎన్టీఆర్. ప్రస్తుతం ఆయన వరుస పాన్‌ఇండియా ప్రాజెక్టులతో దూసుకుపోతున్నారు. దేవర చిత్రం సెట్స్‌పై ఉండగానే బాలీవుడ్ చిత్రం వార్-2కు సైన్ చేశారు. యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో ఆయన నటిస్తున్నారనే అధికారక ప్రకటన కొన్నాళ్ల క్రితమే వెలువడింది. తాజాగా, ఈ చిత్రంలో ఎన్టీఆర్ పోషించే పాత్రపై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఇందులో భారతీయ రా ఏజెంట్‌గా ఎన్టీఆర్ నటిస్తున్నారని నిర్మాత ఆదిత్య చోప్రా వెల్లడించారు. అంతేకాక ఎన్టీఆర్ అభిమానులు పండుగ చేసుకునేలా మరో తీపి కబురును కూడా నిర్మాత ఆదిత్య చోప్రా అందించారు. ఎన్టీఆర్ పాత్ర కేవలం ఈ సినిమాకు మాత్రమే పరిమితం కాలేదని..ఆ పాత్రను కొనసాగిస్తూ ఈ స్పై యూనివర్స్‌లోనే మరో ప్రత్యేక చిత్రాన్ని తీర్చిదిద్దే ఆలోచన ఉందని అన్నారు. ఈ స్పై యూనివర్స్ ఫ్రాంఛైజీలో తెరకెక్కే మరిన్ని చిత్రాల్లో ఎన్టీఆర్ అతిథిగా మెరవనున్నారు అని నిర్మాత ప్రకటించారు. కాగా, ఈ సినిమాలో హృతిక్ రోషన్‌తో కలిసి ఎన్టీఆర్ నటించనున్నారు. 'బ్రహ్మాస్త్ర' ఫేం అయాన్ ముఖర్జీ ఈ సినిమాకు దర్శకుడు. వచ్చే ఏడాది ఆగస్టులో ఈ చిత్రాన్ని రిలీజ్ చేయ్యటానికి చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది.

గామి.. కొత్త ప్రయత్నం

దర్శకుడు విద్యాధర్



విశ్వక్‌సేన్, చాందినీ చౌదరి జంటగా నటించిన 'గామి' చిత్రం ఈ నెల 9న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు విద్యాధర్ కాగిత మంగళవారం మీడియాతో మాట్లాడుతూ 'హిమాలయ పర్వతాలు, మంచు శిఖరాలు, అక్కడికి ప్రయాణించడం అంటే నాకు ఇష్టం. అలాగే విఠలాచార్యగారి జానపద చిత్రాలు అంటే అభిమానం. ఇవన్నీ కలసి ఓ ఆలోచనగా మారి, కథారూపం ఏర్పడ్డాయి. క్రౌడ్ ఫండ్ కోసం ఒక పిచ్ వీడియో తయారు చేశాం. దాని ద్వారా వచ్చిన డబ్బుతో చిత్ర నిర్మాణం ప్రారంభించాం. మా సినిమా గ్లింప్స్ చూసి యూవీ క్రియేషన్స్ వారు సపోర్ట్ ఇవ్వడానికి ముందుకు వచ్చారు. హీరో విశ్వక్‌సేన్‌కు అప్పుడు సినిమాలు లేవు. ఆడిషన్స్ చేసి ఎంపిక చేశాం. చాలా ఓపెన్ మైండ్‌తో తను ఈ ప్రాజెక్ట్‌లో బాగా ఇన్‌వాల్వ్ అయ్యారు.' అని చెప్పారు. యూవీ క్రియేషన్స్ వారు ప్రాజెక్ట్‌లో ఇన్‌వాల్వ్ అయిన తర్వాత ఫైనాన్షియల్ ఫ్రీడమ్ వచ్చింది. బిగ్గర్ స్కేల్‌లో పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ చేసుకోవడానికి వారు అవకాశం ఇచ్చారు' అని తెలిపారు.

రెండు కుటుంబాల మధ్య జరిగే కథ



రవితేజ నున్నా, నేహా జురెల్ జంటగా నటించిన 'రాజుగారి అమ్మాయి.. నాయుడుగారి అబ్బాయి' చిత్రం ఈనెల 9న విడుదల కానుంది. ఈ సినిమాతో సత్యరాజ్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. విడుదల సందర్భంగా రవితేజ, సత్యరాజ్ మంగళవారం పాత్రికేయులతో మాట్లాడారు. ఇది కులాల నేపథ్యంలో తీసిన సినిమా కాదని, రెండు కుటుంబాల మధ్య జరిగే ఇంటెన్స్ స్టోరీ అని దర్శకుడు సత్యరాజ్ చెప్పారు. సినిమా కథ కొత్తగా ఉంటుందని తెలిపారు. గ్రామీణ నేపథ్యంలో సాగే సినిమా అయినా ఇదొక క్రైమ్ థ్రిల్లర్ అని ఆయన చెప్పారు. 'ఒక చిన్న సినిమాగా ప్రారంభించాం. పది రోజుల వర్క్ పూర్తయిన తర్వాత ఎవరిదైనా సపోర్ట్ లభిస్తే బాగుంటుందనిపించింది. అలా ముత్యాల రామదాసుగారిని సంప్రదించాం. ఆయన వచ్చాక సినిమా స్వరూపమే మారిపోయింది' అని ఆయన చెప్పారు. నటనలో ప్రత్యేకంగా శిక్షణ ఏమీ తీసుకోలేదని, దర్శకుడి సలహాలు పాటిస్తూ నటించానని హీరో రవితేజ నున్నా చెప్పారు.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్‌ఎల్ https://ejyothy.com/1VElzLm లో చదవండి.






బిల్డ్ అమరావతి అంటూ వెంకటపాలెం శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

స్వప్రయోజనాల కోసమే మూడు ముక్కలాట

● 1540వ రోజుకు రైతుల ఆందోళనలు

తుళ్లూరు, మార్చి5: వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా గాలికి వదిలేసిందని రాజధాని అమరావతికి 33వేల ఎకరాలు త్యాగం చేసిన రైతులు అన్నారు. బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు, మహిళలు చేస్తున్న ఆందోళనలు మంగళవారం నాటికి 1540వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాల నుంచి వారు మాట్లాడుతూ మూడు రాజధానులు పాలకుల సొంత ప్రయోజనాల కోసం చేసుకున్న ఏర్పాటన్నారు. అమరావతే ప్రజా రాజధాని అని స్పష్టం చేశారు. రాష్ట్ర రాజధాని కోసం భూములివ్వటం నేరమన్నట్లు సీఎం జగన్‌రెడ్డి ఐదేళ్ల నుంచి నానా రకాలుగా తమను ఇబ్బందులకు గురి చేశారన్నారు. రాష్ట్రానికి పట్టిన దరిద్రం వైసీపీ పాలకులన్నారు. వారిని ఇంటికి పంపితేనే ప్రజలంతా బాగుంటారన్నారు. విభజన హామీలను నెరవేర్చమని ఒక్క రోజైనా సీఎం జగన్‌రెడ్డి కేంద్రాన్ని అడిగారా.. అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ప్రత్యేక హోదా తెస్తామని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి మాట తప్పాడన్నారు. పోలవరం పూర్తి లేదు.. అమరావతి అభివృద్ధి లేదు.. ప్రరిశ్రమలు పెట్టుబడులు లేవు.. యువతకు ఉద్యోగాలు లేవు.. రాష్ట్ర పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైందన్నారు. న్యాయం అడిగితే అక్రమ కేసులు పెడుతున్నారన్నారు. అమరావతిని అభివృద్ధి చేయమన్న రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ దీపాలు వెలిగించి నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాలతో పాటు మంగళగిరి, తాడికొండ నియోజకవర్గాల్లో రైతుల ఆందోళనలు కొనసాగాయి.

మేలు రకాల చేపలతో అధిక దిగుబడులు

● శాస్త్రవేత్త రమేష్ రాథోడ్

అమృతలూరు, మార్చి5: మేలు రకాల చేపలతో అధిక దిగుబడులు, లాభాలు సాధించవచ్చునని ఐసీఏఆర్- సీఐఎఫ్ఏ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రమేష్ రాథోడ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కూచిపూడిలో సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆక్వా కల్చరల్ ఫిషనరీస్ రీసెర్చ్ సెంటర్ విజయవాడ ఆధ్వర్యంలో ఆక్వా రైతులకు కిసాన్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యకార సంఘాలకు, రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సభలో డాక్టర్ రమేష్ రాథోడ్ మాట్లాడుతూ కూచిపూడి నాణ్యమైన చేపల పిల్లల ఉత్పత్తి కేంద్రంగా ఉందన్నారు. శాస్త్రవేత అజిత్ చౌదరి మాట్లాడుతూ రంగు చేపల పెంపకం, బ్రీడింగ్ విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. మత్యశాఖ ఏడీఏ సైదా మాట్లాడుతూ ఆక్వా రైతులకు ప్రభుత్వం నుంచి అనుమతి తప్పనిసరి అన్నారు. పశు సంవర్ధక శాఖ ఏడీఏ నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు పశువుల బీమా తప్పక చేయించాలన్నారు. కార్యక్రమంలో కూచిపూడి ఎఫ్‌డీవో మహిజ వ్యవసాయశాఖ అధికారి లోకేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.


పుస్తకాలు ఆవిష్కరిస్తున్న శాస్త్రవేత్త రమేష్ రాథోడ్ తదితరులు

TENALI MUNICIPALITY

E-procurement Recall & Short Tender Notice

EPTC Recall & Short Tender Notice No.24 & 25/2023-24/ General fund Online tenders are hereby invited from the contractors/contracting agencies for no.of Short tender Works :11 for Est Amount Rs.38.99 Lakhs. The tender document is available for download from Dt: 05-03-2024 (8.00pm) onwards and last date for bid submission for short tenders is Dt: 11-03-2024 (3.30pm) through Further details can be seen at 'e' procurement market Place i.e., "www.apeprocurement.gov.in".

Sd/- COMMISSIONER, TENALI MUNICIPALITY

ఆంధ్రజ్యోతి DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

➡ సత్తెనపల్లిలోని ప్రముఖ బ్రిక్స్ కంపెనీలో వర్క్ చేయుటకు జంట్స్-2, లేడీస్-2, గుమాస్తాలు కావలెను. సీనియర్ కారు డ్రైవర్-1 కావలెను. రియల్ ఎస్టేట్‌లో మార్కెటింగ్ స్టాఫ్ (ఫ్రెష్ గ్రాడ్యుయేట్స్) కావలెను. సంప్ర॥ 94402 48483.

AJG-151936

ఆయుర్వేదం

➡ అంగస్తంబన లేకపోవటం, సెక్స్‌లో ఎక్కువసేపు చేయలేకపోవడం, అంగం లావుగా, ధృడంగా, బలంగా ఉండుటకు మూలికౌషధం. వయస్సు పైబడిన వారు కూడా వాడవచ్చు. డా.సిహెచ్.రామకృష్ణ VJA. సెల్ : 84650 56299

AJB-1001

అమ్మకం

➡ గుంటూరు సిటిలోని అమరావతి రోడ్డు సత్రం సెంటర్ నందు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ అమ్మకానికి కలదు. సంప్ర॥ 7 am to 11 PM, Cell : 7670958129.

AJG-184672

రియల్ ఎస్టేట్

➡ AP రాజధాని అమరావతి ముఖద్వారమైన పెద పరిమి ఊరుకి అతి సమీపంలో స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు కలవు. చ.గ. 9999/- సంప్ర॥ 99591 27008.

AJG-184675

SHARES

➡ షేర్ మార్కెట్ & మ్యూచువల్ ఫండ్స్ (బేసిక్స్, ఫండమెంటల్స్ & టెక్నికల్) ట్రైనింగ్ కోర్సు (రెగ్యులర్ / సండే బ్యాచ్) ఫ్యాకల్టి బై NSE సర్టిఫైడ్ మార్కెట్ ప్రొఫెషనల్, GNT, Cont: 98851 35323.

RK-1351

స్థలం అమ్మకము

➡ గుంటూరు సిటీ పాత గుంటూరులో మానూరివారివీధిలో 67 గజముల స్థలం అమ్మబడును. వివరాలకు : B S Rao, Ph : 94900 20123.

AJG-184671

గోల్డ్ ఫైనాన్స్

➡ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి. ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును స్పాట్ క్యాష్. (100% జెన్యూన్) సంప్ర. సెల్ : 945 945 3338

AJB-181893

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.


మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు

99854 03281

సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

గుంటూరు 1 టౌన్	97036 18725
గుంటూరు 2 టౌన్	99854 01056
తెనాలి	99854 11202
నరసరావుపేట	99854 11206
బాపట్ల	99663 35084
పిడుగురాళ్ళ	93909 05725
మంగళగిరి	93986 73618
అమరావతి	95027 86195
పొన్నూరు	97042 99094
రేపల్లె	99854 12254
చిలకలూరిపేట	99639 84109
వినుకొండ	99662 50266
మాచర్ల	88861 19952
సత్తెనపల్లి	91103 23914
ప్రత్తిపాడు	63004 34285


సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

● 8న కోటప్పకొండ తిరునాళ్ల
● విస్తృత ఏర్పాట్లుచేస్తున్న అధికారులు
● ఉచిత, శీఘ్ర, ప్రత్యేక దర్శనాలకు క్యూలైన్‌లు

తిరునాళ్లకు.. సంసిద్ధం

కోటప్పకొండ(నరసరావుపేట), మార్చి5: మహాశివరాత్రి పండుగ సందర్భంగా ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ శ్రీత్రికోటేశ్వరస్వామి సన్నిధిలో ఈనెల 8న తిరునాళ్ళకు విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. దేశప్రసిద్ధి చెందిన ఈ తిరునాళ్ళకు లక్షలాదిగా భక్తులు తరలిరానున్నారు. స్వామివారి దర్శనం కోసం ఉచిత, శీఘ్ర, ప్రత్యేక దర్శన క్యూలైన్‌లు, వీఐపీలు, ప్రోటాకాల్ వీఐపీల కోసం క్యూలైన్లు వేర్వేరుగా ఏర్పాటు చేస్తున్నారు. క్యూలైన్లకు తాటాకు పందిళ్ళను నిర్మించారు. రెండు లక్షల లడ్లు, 80వేల అరిసె ప్రసాదాన్ని తయారు చేస్తున్నారు. తిరునాళ్ళ రోజున నరసరావుపేట, చిలకలూరిపేట డిపోల నుంచి ప్రత్యేక ఆర్టీసీ సర్వీసులను కొండకు నడపనున్నారు. ఇందుకోసం చిలకలూరిపేట రోడ్డులో ఘాట్‌రోడ్డు పక్కన తాత్కాలిక బస్టాండ్‌లను ఆర్టీసీ సిద్ధంచేస్తోంది. ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ తాగునీటి సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణపనులను, ఆర్‌అండ్‌బీ, విద్యుత్ విభాగం ఆధ్వర్యంలో కొండ ప్రాంతం వద్ద ఫ్లడ్ లైట్లు ఏర్పాటుచేస్తున్నారు. విద్యుత్‌శాఖ ప్రత్యేకంగా ట్రాన్స్‌ఫార్మర్లను, జనరేటర్లను ఏర్పాటుచేసి విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చర్య లు తీసుకుంటోంది. భక్తులు తలనీలాలు సమర్పించేందుకు కొండ దిగువన ఏర్పాట్లుచేస్తున్నారు. దేవస్థానం వద్ద ఏర్పాట్లను ఈవో జి.శ్రీనివాస రెడ్డి పర్యవేక్షిస్తున్నారు. భక్తులు పర్యాటకకేంద్రాన్ని సందర్శించేలా అటవీశాఖ ఏర్పాట్లుచేస్తోంది. ఆనందం, ఆహ్లాదం కోసం ఎమ్యూజ్‌మెంట్ పార్కు రూపుదిద్దుకుంటోంది. చిలకలూరిపేట మేజర్ వద్ద స్నానఘట్టాలు నిర్మించనున్నారు. వైద్యఆరోగ్యశాఖ 9 వైద్యశిబిరాల ఏర్పాట్లలో నిమగ్నమైంది. పోలీసుఅధికారులు బందోబస్తు చర్యలు తీసుకుంటున్నారు.


దేవస్థానం వద్ద క్యూ లైన్‌ల నిర్మాణం


కొండ దిగువున తాత్కాలిక ఆర్టీసీ బస్టాండ్ పనులు


లడ్డూ ప్రసాదం తయారీ

ఏకాదశికి ప్రత్యేక ఏర్పాట్లు

ఏకాదశి బుధవారం నుంచి తిరునాళ్ళ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. కోటయ్య స్వామికి విశేష అభిషేకాలు నిర్వహించనున్నారు. మూల విరాట్ అభిషేకాలకు భక్తులను అనుమతించడంలేదు. అభిషేక మండపంలో స్వామికి అభిషేకాలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. అభిషేకం టికెట్ రూ.500కి ఇరువురిని అనుమతిస్తారు. ప్రత్యేక దర్శనం రూ.100, శీఘ్ర దర్శనం రూ.200, ఉచితదర్శనం వేర్వేరు క్యూలైన్‌లనుఏర్పాటుచేశారు

వీఐపీ పాసులను నియంత్రించేనా ?

తిరునాళ్ళకు వీఐపీల తాకిడి ఏటా భారీగా ఉంటోంది. స్వామిదర్శనం కోసం గత ఏడాది అధికార పార్టీ నేతలు దాదాపు 10వేల వీఐపీ పాసులను పంపిణీ చేశారు. దీంతో భక్తులు ఇక్కట్లకు గురయ్యారు. గత ఏడాది అనుభవాలను దృష్టిలో ఉం చుకొని పాసులను నియంత్రించాలి. ఈ ఏడాది కూడా ఇబ్బడిముబ్బడిగా పాసులు పంపిణీ చేయనున్నారన్న ప్రచారం జరుగుతోంది.

క్వారీ తిరునాళ్లకు ఏర్పాట్లు

చేబ్రోలు, మార్చి 5: క్వారీ బాలకోటేశ్వరస్వామి తిరునాళ్లను పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తుషార్‌డూడీ అన్నారు. మంగళవారం క్వారీ బాలకోటేశ్వరస్వామి ఆలయం వద్దకు వచ్చిన జిల్లా ఎస్పీ ఏర్పాట్లను పర్యవేక్షించారు. దేవాలయం వద్ద అశ్లీల నృత్యాలు, అసాంఘిక కార్యకలాపాలు నిషేధం అన్నారు. గుంటూరు, తెనాలి, ప్రధాన రహదారిపై ఆలయం ఉన్నందున ట్రాఫిక్ క్రమబద్ధీకరణను చేపట్టాలని ఆదేశించారు. పార్కింగ్, భక్తుల క్యూలైన్‌లను ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో తెనాలి డీఎస్పీ రమేష్, పొన్నూరు రూరల్ సీఐ వై.కోటేశ్వరరావు, ఎస్ఐ మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


క్వారీ దేవాలయం వద్ద ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎస్పీ తుషార్ డూడీ

సమష్టిగా కృషి చేయాలి : కలెక్టర్ శివశంకర్


సమావేశంలో కలెక్టర్ శివశంకర్, ఎస్పీ రవి శంకర్‌రెడ్డి

తిరునాళ్ల విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమష్టి కృషిచేయాలని కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశించారు. కోటప్పకొండ దేవస్థానం వద్ద జిల్లా అధికారులతో ఉత్సవాల నిర్వహణపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. మంచినీరు, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రశాంతంగా స్వామిని దర్శనం చేసుకునే విధంగా క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసు, రెవెన్యూ, వివిధ శాఖలకు సిబ్బంది సుమారు 5000మంది వరకు విధులు నిర్వహిస్తారన్నారు.

బందోబస్తుకు 3 వేల మంది పోలీసులు

ఎస్పీ రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ పోలీస్‌సిబ్బంది 3000మంది బందోబస్తు విధులు నిర్వహిస్తున్నారన్నారు. ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించేలా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కలెక్టర్ నిధులు విడుదల చేయడం ద్వారా ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. జేఎన్‌టీయూ కళాశాల రోడ్డును తిరుగు ప్రయాణానికి ఉపయోగించుకోవాలని, ప్రభలు ఉదయం నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకే వాటి స్థానాల్లో చేరుకునేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాలినడకన వెళ్లే భక్తులకు మెట్లమార్గం సులువైందని ఘాట్‌రోడ్డులో అనుమతిలేదని తెలిపారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ గతంలోకంటే మెరుగ్గా ఉత్సవాల ఏర్పాట్లు చేశామన్నారు. ప్రధానంగా ఘాట్‌రోడ్‌లో ట్రాఫిక్‌సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవలన్నారు. యలమందల, పెట్లూరివారిపాలెం రోడ్లను వన్‌వే ఏర్పాటుచేస్తున్నట్టు చెప్పారు. ఐదు లక్షల వాటర్ ప్యాకెట్లు రెండు లక్షల మజ్జిగ ప్యాకెట్లు చేస్తున్నామన్నారు. వీఐపీలు నాలుగుచక్రాల వాహనాలను కొండ కిందనే పార్కు చేసుకొని వీఐపీల కోసం ఏర్పాటుచేస్తున్న బస్సుల్లో కొండపైకి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, రెవెన్యూ అధికారి వినాయకం, రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజ, ఆలయ ఈవో జి.శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా పోరు విజయవంతం


సభలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

గుంటూరు సిటీ, మార్చి 5: గుంటూరు జిల్లాలో బీజేపీ నిర్వహించిన ప్రజాపోరు విజయవంతం అయిందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. మంగళవారం సాయంత్రం ప్రజాపోరు ముగింపు సందర్భంగా వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో బహిరంగ సభ నిర్వహించారు. ప్రజా పోరు జిల్లా అధ్యక్షులు మకుటం శివ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పురందేశ్వరి మాట్లాడుతూ ప్రజాపోరును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ శిరస్సువంచి నమస్కరిస్తున్నన్నారు. ఏరాష్ట్రంలో ఎన్నికలు జరిగినా బీజేపీ విజయభేరి మోగించటంలో కార్యకర్తలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాపోరు రాష్ట్ర కన్వీనర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణు వర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ 175 అసెంబ్లీ, 25 పార్లమెంటు సీట్లు గెలుస్తామని జగన్ చెపుతున్నారని అన్నారు. చిలకలూరిపేటలో చెల్లని రూపాయి గుంటూరులో చెల్లుతుందా.. నెల్లూరులో చెల్లని రూపాయి నరసరావుపేటలో చెల్లుతుందా.. అధికారులను ట్రాన్స్‌ఫర్ చేయటం చూసాం, కానీ జగన్ రెడ్డి ఎమ్మెల్యేలను ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర, వల్లూరు జయప్రకాష్ నారాయణ, రామకృష్ణారెడ్డి, చందు సాంబశివరావు, జూపూడి రంగరాజు, యడ్లపాటి రఘునాదబాబు, శనక్కాయల ఉమాశంకర్, పాతూరి నాగభూషణం, తులసి రామచంద్ర ప్రభు, శనక్కాయల అరుణ, మట్టా ప్రసాదు, ఈదర శ్రీనివాసరెడ్డి, పాటిబండ్ల రామకృష్ణ, స్వరూపరాణి, భీమినేని చంద్రశేఖర్, తోట రామకృష్ణ, పాలపాటి రవికుమార్, కొక్కెర శ్రీనివాస్, జగ్గారపు శ్రీనివాస్, యశ్వంత్, టీవీ రావు, కిలారు దిలీప్, పాలపాటి రవికుమార్, ఆవుల నాగేంద్రయాదవ్, షేక్ రఫీ, కంతేటి బ్రహ్మయ్య, కన్నా రవిదేవరాజ్, దర్శనం శ్రీనివాస్, కుమార్ గౌడ్, చెరుకూరి తిరుపతిరావు, వైవి సుబ్బారావు, ఉమామహేశ్వరవు, రావూరి నారాయణ, పోతురాజు వెంకట్, అనుమోలు ఏడుకొండలు మరియు గుంటూరు పార్లమెంట్ అసెంబ్లీ కన్వీనర్లు కోకన్వీనర్లు ఇతర నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

జగన్ ఓడితేనే - మన మనుగడ

● పంచాయతీల శిథిలంపై ఇంటింటా ప్రచారం చేయాలి
● ధర్నాలో ఏపీ పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్

గుంటూరు(తూర్పు), మార్చి 5: 'జగన్ ఓడితేనే - మన మనుగడ' అనే నినాదంతో అన్ని పార్టీల సర్పంచులు, ఎంపీ టీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు పని చేయాలని ఏపీ పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ పిలుపిచ్చారు. ఏపీ పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి గుంటూరు జిల్లా సర్పంచ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా జరిగింది. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నిధులు, విధులు లేక పంచాయతీలను నిర్వీర్యం చేసిన వైనంపై ఇంటింటా ప్రచారం చేయాలన్నారు. మరోసారి జగన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పల్లెలు శిథిలమైపోయి, గ్రామీణ ప్రజలు నాశనమైపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టరేట్‌లో డీఆర్వో పెద్ది రోజాకు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర ప్రధానకార్యదర్శులు బిర్రు ప్రతాపరెడ్డి, యలవర్తి లక్ష్మి, ఉపాధ్యక్షులు గోగినేని వసుధ, సింగంశెట్టి సుబ్బరామయ్య, కొత్తపు మునిరెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు వానపల్లి లక్ష్మీముత్యాలరావు, గుంటూరు, చిత్తూరు జిల్లాల సంఘం అధ్యక్షులు కల్లూరు శ్రీనివాస్, చుక్కా ధనుంజయయాదవ్, ఎం.శివశంకర్, హఫీజ్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన చేస్తున్న సర్పంచ్‌లు

పోలీసుల అనుచిత ప్రవర్తన

ధర్నా అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయడానికి బయలుదేరిన సర్పంచ్‌లపై నగరపాలెం పోలీసులు అనుచితంగా ప్రవర్తించారు. అందరికీ అనుమతి లేదని ఇద్దరు లేదా ముగ్గురుని మాత్రమే పంపుతామని పోలీసులు అడ్డుకున్నారు. వారిని తప్పించుకుని కలెక్టరేట్ లోపలికి వచ్చిన సర్పంచ్‌లపై పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేసి ప్లకార్డులను లాగిపడివేశారు. దీంతో సర్పంచ్‌లు, పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. అదే సమయంలో అడ్డువచ్చిన నాయకులను పోలీసులు పక్కకి తోసివేశారు. దీంతో వారి మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది. నగరపాలెం సీఐ నరేష్ జోక్యంతో వివాదం సద్దుమణిగింది.

రూ.8.660 కోట్లను దొంగలించిన జగన్

చెరుకుపల్లి: గ్రామ పంచాయతీలకు అందాల్సిన రూ.8.660కోట్లను సీఎం జగన్ దొంగలించారని ఏపీ పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ ధ్వజమెత్తారు. గూడవల్లిలోని పంచాయతీ రాజ్ చాంబర్ ఉపాధ్యక్షురాలు గోగినేని వసుధ గృహంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వ ఏర్పడిన నాటి నుంచి పంచాయతీలకు నిధులు ఇచ్చినట్లే ఇచ్చి లాగేసుకుంటోందని విమర్శించారు. రాష్ట్రంలో 12,918 సర్పంచ్‌లు పోరాటాలు చేస్తున్నా పంచాయతీలకు నిధులను అందించడం లేదన్నారు. 2019-23లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సుమారు రూ.35వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం దారిమళ్లించి సొంత పథకాలకు వాడుకుందన్నారు. సమావేశంలో సర్పంచ్‌ల సంఘ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, కొత్తపు మునిరెడ్డి, చిత్తూరు జిల్లా సంఘ అధ్యక్షుడు చుక్కా ధనుంజయులు, కార్యదర్శి యలవర్తి లక్ష్మి, మంత్రిపాలెం సర్పంచ్ మల్లెంపాటి ప్రమీల తదితరులు ఉన్నారు.

3 మిలియన్ టన్నుల సరుకు రవాణా

● దశాబ్దం తర్వాత గుంటూరు రైల్వే డివిజన్ రికార్డు


సరుకు రవాణాలో రికార్డుపై అధికారులను అభినందిస్తున్న డీఆర్ఎం రామకృష్ణ

గుంటూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): సరుకు రవాణాలో గుంటూరు రైల్వే డివిజన్ సరికొత్త రికార్డుని సాధించింది. పదేళ్ల తర్వాత 3 మిలియన్ టన్నుల సరుకు రవాణాని అధిగమించింది. మరో రెండు రోజుల వ్యవధిలో ఇప్పటివరకు ఉన్న 3.127 మిలియన్ టన్నుల సరుకురవాణా రికార్డుని కూడా అధిగమించ బోతోన్నది. కోవిడ్ తర్వాత గుంటూరు రైల్వే డివిజన్ ఎక్కువగా సరుకు రవాణా పై దృష్టి సారించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 29న అత్యధికంగా 8 గూడ్స్ రేక్‌లను సరుకు రవాణా చేసి ఒకే రోజున రూ.2.65 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది.

నాలుగేళ్లలో ఐదు రెట్లు పెరగాలి

డివిజన్ ఏర్పడి 2028 ఏప్రిల్ ఒకటో తేదీ నాటికి 25 ఏళ్ల సిల్వర్ జూబ్లీకి చేరుకుంటుంది. ఆ సంవత్సరానికి సరుకు రవాణాని 15 మిలయన్ టన్నులకు చేర్చేందుకు లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతామని డీఆర్ఎం రామకృష్ణ తెలిపారు. తద్వారా రూ.2 వేల కోట్ల ఆదాయం వస్తుందన్నారు.

జయహో బీసీతో సభతో.. భరోసా

● ఈ సభతో వైసీపీలో ఓటమి భయం
● నగర పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు గల్లా మాధవి


కోవెలమూడి రవీంద్రతో కలిసి ర్యాలీని ప్రారంభిస్తున్న గల్లా మాధవి

గుంటూరు(తూర్పు), మార్చి5: లక్షలాది బీసీ జనసందోహంతో జయప్రదమైన ఈ 'జయహో బీసీ' మహాసభలో అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన బీసీ డిక్లరేషన్, బీసీ బిడ్డ అయిన తనతోపాటు కోట్లాది బీసీ ప్రజానీకంలో కొత్త ఆశలను చిగురింపజేసిందని నగర పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు గల్లా మాధవి అన్నారు. మంగళవారం నాగార్జున యూనివర్సిటీ వద్ద టీడీపీ, జనసేన సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన జయహో బీసీ సభకు గల్లా మాధవి అధ్వర్యంలో, ఆ నియోజకవర్గ ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్రతో కలసి వేయికి పైగా వివిధ వాహనాలతో చుట్టుగుంట నుంచి బయలుదేరి నగరం మధ్యలో సాగి అనంతరం నాగార్జున యూనివర్సిటీ వరకు భారీర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో టీడీపీ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు. సభానంతరం, ఆమె మాట్లాడుతూ ఈ జయహో బీసీ సభకు పోటెత్తిన జనసంద్రాన్ని చూస్తే రానున్న ఎన్నికల్లో వైసీపీకి దారుణ ఓటమి ఖాయమని, టీడీపీ-జనసేనకు మహత్తర విజయం ఖరారని స్పష్టమైందన్నారు. రానున్న టీడీపీ -జనసేన ప్రభుత్వంతో తమ జీవితాలు బాగుపడతాయనే విశ్వాసాన్ని బీసీ కుల సహోదరులలో ఈ సభ కల్గించిందన్నారు. బీసీల జీవనభద్రతకు కోటి ఆశలను నింపిన చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్,లోకేశ్, అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రలకు నగర పశ్చిమ నియోజకవర్గ బీసీ సహోదరులందరి తరఫున ఆమె ధన్యవాదాలు తెలిపారు. అలాగే సభ జయప్రదానికి కృషిచేసిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్, నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర, గుంటూరు పార్లమెంటరీ నాయకులు పెమ్మసాని చంద్రశేఖర్, జనసేన నాయకులు బోనబోయిన శ్రీనివాసయాదవ్, పశ్చిమ నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు కార్పొరేటర్లు, ఇతర నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

యడ్లపాడు, మార్చి5: ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని ఉప్పరపాలెం గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తెనాలి మండలం సంగంజాగర్లమూడి గ్రామానికి చెందిన కాకుమాను శ్రీలక్ష్మి, సాంబశివరావు దంపతుల కుమార్తె వెంకటకోటేశ్వరి(34)ని 12 ఏళ్ళ కిందట ఉప్పరపాలెం గ్రామానికి చెందిన వల్లెపు ఏసుబాబుకు ఇచ్చి వివాహం జరిపించారు. గత కొన్నాళ్ళుగా వెంకటకోటేశ్వరి తలనొప్పితో బాధపడుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి కుటుంబసభ్యులు నిద్రించిన తరువాత ఇంట్లో చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తెల్లవారుజామున కుటుంబసభ్యులు లేచిచూడగా వెంకటకోటేశ్వరి విగతజీవిగా కనిపించింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తల్లి కాకుమాను శ్రీలక్ష్మి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలి హత్య కేసులో ఇద్దరికి జీవితఖైదు

గుంటూరు(లీగల్), మార్చి 5: గుంటూరు బృందావన్‌గార్డెన్స్‌లోని సాయిటవర్స్ అపార్ట్‌మెంట్‌లో నివశిస్తున్న గర్నేని సుశీలాదేవిని(80) బంగారం, నగదు కోసం హత్య చేసిన ఇద్దరు నిందితులకు గుంటూరు నాల్గవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి రుద్రపాటి శరత్‌బాబు జీవితఖైదు, రూ.1500 చొప్పున జరిమాన విధిస్తూ మంగళవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. బృందావన్ గార్డెన్స్‌లోని అపోలో ఫార్మసీలో సేల్స్‌మెన్‌గా పనిచేస్తున్న ఫిరంగిపురం, పొనుగుపాడు గ్రామానికి చెందిన కొరివి అశోక్ ఆర్థిక అవసరాల నిమిత్తం అదే గ్రామానికి చెందిన గేరా రాము అనే వ్యక్తిని కలుపుకొని 2015 సెప్టెంబరు 17న రాత్రి ఇరువురు సుశీలాదేవి నివశిస్తున్న ఫ్లాట్‌కు వెళ్లి ఒంటిపై ఉన్న బంగారం, ఇంట్లోని డబ్బు ఇవ్వమని బెదిరించారు. ఆమె అంగీకరించకపోవటంతో నిందితులు ఇరువురు సుశీలాదేవి మొహంపై దిండుపెట్టి, ఊపిరి ఆడకుండా చేయటంతో ఆమె చనిపోయింది. బంగారు గాజులు, రెండు పేటల గొలుసు, రుద్రాక్ష దండ, పగడాల చైను, రెండు జతల చెవిదిద్దులు, నగదు దొంగిలించారు. పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుల్ని గుర్తించి, అపహరించబడిన బంగారం, నగదు రికవరీ చేశారు. దర్యాప్తు అనంతరం కోర్టులో సీఐ శేషగిరిరావు చార్జిషీటు దాఖలు చేశారు. కోర్టులో ఏపీపీ నక్కా శారదామణి ప్రాసిక్యూషన్ నిర్వహించారు. నేరం రుజువు కావటంతో న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. కోర్టులో సాక్షుల్ని ప్రవేశపెట్టటంలో కోర్టు కానిస్టేబుల్ కసిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి చొరవ చూపారు.

మైనార్టీ విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు(విద్య), మార్చి 5: ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ నిర్వహిస్తున్న మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాలలో ఐదో తరగతి, జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కన్వీనర్, ప్రిన్సిపాల్ బాలశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు ఆసక్తి ఉన్న విద్యార్థులు మార్చి 31లోగా https://aprs.apcfss.in అనే వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు పంపాలని సూచించారు. 6, 7, 8, తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎస్టీ, ఎస్సీ విద్యార్థినులకు ఏప్రిల్ 25న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. మైనార్టీ విద్యార్థులకు ఎటువంటి ప్రవేశ పరీక్ష లేకుండా 5, 6, 7, 8 తరగతుల్లో ప్రవేశం కల్పిస్తామని తెలిపారు. పూర్తి వివరాల కోసం 87126 25039 నంబరులో సంప్రదించాలని సూచించారు.

గుంటూరు మిర్చియార్డులో ధరలు ఇలా...

గుంటూరు, మార్చి 5 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 1,28,440 టిక్కీల మిర్చి విక్రయానికి రాగా అందులో 1,20,429 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ జాయింట్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఇంకా యార్డులో 1,03,461 టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			సూపర్ 10	12000	15500
334	9000	19800	నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
నెంబరు.5	11000	18000	తేజ	8000	0500
273	12500	18000	బ్యాడిగి	9500	21500
341	10000	20000	దేవనూరుడీలక్స్	9000	20000
4884	13000	18000	తెల్లకాయలు	5000	12000

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.63 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	125, 134,145
చికెన్ విత్ స్కిన్	236.00
చికెన్ స్కిన్ లెస్	246.00

పిడుగురాళ్లలో పోలీసుల కవాతు

పిడుగురాళ్ల, మార్చి 5 : రానున్న ఎన్ని కలను దృష్టిలో ఉం చుకొని మంగళవా రం పిడుగురాళ్లలో పోలీ సులు, సీఆర్‌పీ ఎఫ్ బలగాలు ప్రధాన రహదారిపై కవాతు నిర్వహించారు. పట్టణ సీఐ పి.వీరాంజనేయు లు, ఎస్‌ఐలు రబ్బాని, అమీర్, ప్రత్యేక బలగాలు ప్రధాన రహదారిపై కవాతు నిర్వహించారు. సీఐ వీరాంజనేయులు మాట్లాడుతూ ఎన్నికల వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్త లు తీసుకుంటామని, ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చాక గత ఎన్నికలలో గొడవలు జరిగిన పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రజలకు ఎన్నికలు శాంతియుతంగా జరిపేలా అవగాహన కల్పించను న్నట్లు ఆయన తెలిపారు.

సత్తెనపల్లిలో...

సత్తెనపల్లి, మార్చి 5 : రానున్న సా ర్వత్రిక ఎన్నికల నేప థ్యంలో స్థానిక పోలీ సు బలగాలు, కేంద్ర బలగాలు మంగళవా రం పట్టణంలో కవాత్ నిర్వహించారు. తాలూ కా సెంటర్, రైల్వే స్టేషన్ రోడ్డు, గాంధీ బొమ్మ సెంటర్, ఐదు లాంతర్ల సెంటర్, మునిసిపల్ ఏరియా, బైపాస్ రోడ్డు మీదుగా పోలీసు స్టేషన్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా అడిషనల్ ఎస్పీ రాజు మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావ రణంలో జరిగేందుకు ముందు జాగ్రత్త చర్యగా పట్టణంలో కేంద్ర బలగాలతో కవాత్ నిర్వహించామన్నారు. సమ స్యాత్మక గ్రామాల్లో అప్రమత్తంగా విధులు నిర్వహించటం జరుగుతుందన్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు నియోజకవర్గ పరిధిలో కవాత్‌లు, వాహనాల తనిఖీలు ముమ్మరంగా జరుగుతాయన్నారు. ఈ కవాత్‌లో డీఎస్పీ గురునాథబాబు, సీఐ ప్రభాకరరావు, ఏఆర్ డీఎస్పీ గాంధీరెడ్డి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శివ ప్రసాదు, సబ్ డివిజన్ పరిధిలోని పలువురు ఎస్‌ఐలు, సీఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



సత్తెనపల్లిలో కవాత్ నిర్వహిస్తున్న కేంద్ర పోలీసు బలగాలు

నేడు చెన్నాయపాలెంలో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారంటీ

మాచవరం, మార్చి 5 : మండలంలోని చెన్నాయపాలెం గ్రామంలో బుధవా రం బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు బడిగుంచల వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావు హాజరుకానున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

10న ఆత్మీయ సమావేశం

పిడుగురాళ్ల, మార్చి 5 : గురజాల నియోజకవర్గానికి చెంది హైదరాబాద్‌లో నివాసముంటున్న వారితో గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మార్చి 10వ తేదీన ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నారు. విద్య, ఉద్యోగ, వ్యాపార రీత్యా హైదరాబాద్‌లో నివాసముంటున్న వారందరితో సమావేశం నిర్వహించనున్నట్లు యరపతినేని తనయుడు సాయినిఖిల్ తెలిపారు.

నిదానంపాటి అమ్మవారి తిరునాళ్లపై సమావేశం

దుర్గి, మార్చి 5 : మండలంలోని అడిగొప్పులలో ఉన్న నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి తిరునాళ్ల మహోత్సవంపై మంగళవారం ఆలయంలో దేవస్థానం సహాయ కమిషనర్, ఏవో సైదమ్మబాయి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈనెల 24, 25 తేదీల్లో జరగనున్న తిరునాళ్లలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. తాగునీరు, రవాణా, హెల్త్ ఎమర్జెన్సీ, మెడికల్, అగ్నిమాపక, పోలీసు తదితర సదుపాయాలపై అధికారుల తో చర్చించారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కర్మాగారాలు దేవాలయాలతో సమానం

● పరాశక్తి సిమెంట్స్ వైస్ ప్రెసిడెంట్ ఎంఎస్ఎన్ రాజు



ప్రసంగిస్తున్న ఎంఎస్ఎన్ రాజు

రెంటచింతల, మార్చి 5 : దేవాలయాలకు ప్రశాంత చిత్తంతో వెళ్లి దేవున్ని దర్శనం చేసుకున్నట్లుగానే కర్మాగారాలకు కూడా నిర్మలమైన మనసుతో ఎలాంటి తొందరపాటు లేకుండా విధులు నిర్వహిస్తే అందరం బాగుంటామని పరాశక్తి సిమెంట్స్ జనరల్ మేనేజర్ ఎంఎస్ఎన్ రాజు అన్నారు. 53వ జాతీయ భద్రతా వారోత్సవాలు ముగింపు సభలో మంగళవారం ఆయన మాట్లాడుతూ పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీ స్థాపించి 18 సంవత్సరాల్లో ఒక్క ప్రమాదం కూడా చోటు చేసుకోలేదంటే అందుకు కార్మికుల పాటిస్తున్న భద్రతా చర్యలే కారణమన్నారు. తొలుత భద్రతా పతాకావిష్కరణ చేసి కార్మికుల చేత ప్రతిజ్ఞ చేయించారు. వివిధ రకాల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. భద్రతపై ప్రదర్శించిన నాటిక సభికులను బాగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్(ప్రాసెస్) ఎం.రామకృష్ణారెడ్డి, సీనియర్ డీజీఎం(ఈఅండ్‌ఐ) వీఎల్ గణపతిరాజు, డీజీఎం మల్లికార్జునరావు, సేఫ్టీ ఆఫీసర్ డి.నాగరాజు, ఉదయ్, కీసర వేణుగోపాలరెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ విజయపురిసౌత్ పాత కమిటీ రద్దు

విజయపురిసౌత్, మార్చి 5: ఎమ్మార్పీఎస్ విజయపురిసౌత్ పాత కమిటి రద్ద యినట్లు ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి పలుకూరి జోసఫ్‌బాబు తెలిపారు. స్థానిక పార్కు సెంటర్లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు త్వరలోనే ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన కమిటీలను ప్రకటిస్తామన్నారు. ఆయన వెంట ఎమ్మార్పీఎస్ గురజాల నియోజ కవర్గ అధ్యక్షుడు మాతంగి సత్యానందం, కుమార్, మీసాల బాబు ఉన్నారు.

టీడీపీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

● రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మస్తాన్ షరీఫ్

బెల్లంకొండ, మార్చి 5 : రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పీఎస్‌కే మస్తాన్ షరీఫ్ అన్నారు. బెల్లకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళ వారం సమావేశం ఏర్పాటు చేశారు. పీఎస్‌కే మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో కార్యకర్తలందరూ కలసి గ్రామ సభలను ఏర్పాటు చేసుకొని టీడీపీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకువెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి సముద్రం, టీడీపీ నేతలు సలాం, గుంజా గంగారావు, తెలుగు యువత నాయకుడు పీఎస్‌కే రసూల్, గుడిసె కొండయ్య, హుస్సేన్, సయ్యద్ జబ్బార్, మాజీ సర్పంచ్ సయ్యద్ జానీ, ఇబ్రహీం, ఎన్.పిచ్చయ్య, మాజీ సర్పంచ్ సుభానీ, చిట్టి, టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎండీయూ వాహనం ఇవ్వటం లేదని ఫిర్యాదు

సత్తెనపల్లి, మార్చి 5 : కోర్టు ఆదేశించినప్ప టికీ తనకు ఎండీయూ వాహనం ఇవ్వటం లేదని పట్టణానికి చెందిన రేపూడి రవితేజ మంగళవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. పట్టణంలోని 8వ వార్డుకు చెందిన తనకు ప్రభుత్వం రేషన్ సరుకులను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఎండీయూ వాహనం మంజూరు చేసిందన్నారు. వివిధ కారణాల వల్ల తమ వాహనం తమకు కేటాయించాలని కోరుతూ కోర్టు నుంచి అనుమతి కూడా తెచ్చుకున్నట్టు ఆయన పేర్కొన్నారు. కోర్టు ఆదేశాల మేరకు తన వాహనం తనకు కేటాయించాలని తహసీల్దార్‌కు, సివిల్ సప్లయ్ అధికారులకు అప్పటి ఆర్డీవో రాజకుమారి ఉత్తర్వులు జారీ చేశారన్నారు. జనవరి 28న ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ తనకు వాహనాన్ని అధికారులు అప్పగించ లేదన్నారు. వెంటనే తనకు వాహనం ఇప్పించాలని కోరుతూ సోమవారం నరసరావుపేటలో జరిగిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. వాహనం తనకు అప్పగించక పోవటం వల్ల వార్డులో రేషన్ కార్డు దారులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.

ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

నకరికల్లు, మార్చి 5 : 2024 - 25 విద్యా సంవత్సరానికి దేచవరం మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో ప్రవేశానికి ఈనెల 3వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న ట్టు ప్రిన్సిపల్ కే.వెళాంగిని మేరి మంగళవారం తెలిపారు. ఈనెల 31వ తేదీ దరఖాస్తు చేసుకోవటానికి తుది గడువు అన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.75 ప్రవేశ రుసుం ఫీజు అని, ఓసీ, బీసీ విద్యార్థులకు రూ.150 ఫీజు అని, వివరాలకు హెచ్‌టీ టీపీఎస్../ ఏపీఎం ఎస్.ఏపీసీఎస్ఎఫ్ఎస్.ఇన్‌లో సంప్రదించాలన్నారు.

జయహో బీసీ సభకి తరలివెళ్ళిన నేతలు



బీసీ సదస్సుకు వెళ్తున్న వాహనాలకు జెండా ఊపి ప్రారంభిస్తున్న కన్నా నాగరాజు

సత్తెనపల్లి, మార్చి 5 : నాగార్జున యూనివర్సిటీ వద్ద టీడీపీ ఆధ్వ ర్యంలో మంగళవారం జరిగిన జయహో బీసీ సదస్సుకు సత్తెనపల్లి నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం బీసీ నాయకులు, కార్యకర్త లు, అభిమానులు అధిక సంఖ్యలో టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయ ణ ఆధ్వర్యంలో వాహనాల్లో తరలి వెళ్ళారు. ఈ వాహన ర్యాలీని పట్ట ణంలోని రఘురామ్‌నగర్‌లో గల కన్నా లక్ష్మీనారాయణ కార్యాలయం వద్ద గుంటూరు నగర మాజీ మేయర్ కన్నా నాగరాజు జెండా ఊపి ప్రారంభించారు. సత్తెనపల్లి, ముప్పాళ్ళ, నకరికల్లు, రాజుపాలెం మండలాలకు చెందిన పలువురు బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

● అచ్చంపేట, మార్చి 5 : అచ్చంపేట పరిధిలోని అన్ని గ్రామా ల బీసీ నాయకులు మంగళవారం జయహో బీసీ సభకు పెద్ద ఎత్తు న తరలివెళ్లారు. మండల పార్టీ అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. బత్తుల శ్రీనివాసరావు, షేక్ మాబూవలి, వెనిగండ్ల కోటయ్య, ఎస్‌కే కాసుల, తిరువాయిపాటి ఆంజనేయులు, బత్తుల గోపీ, ఎనుముల నాగేశ్వరరావు, నాగరాజు, సిద్ద వీర రాఘవయ్య, నంబుల వసంతరావు, ఆవుల కొండయ్య, నాగేశ్వరరావు తదితరులు మంగళగిరి వెళ్ళిన వారిలో ఉన్నారు.

● బెల్లంకొండ, మార్చి 5 : తెలుగుదేశం పార్టీ యూనివర్శిటీ వద్ద తల పెట్టిన జయహో బీసీ సభకు బెల్లంకొండ మండలం నుంచి టీడీపీ శ్రేణులు భారీగా తరలివెళ్ళారు. పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మండలం నుంచి 50 వాహనాల్లో టీడీపీ శ్రేణులు తరలివెళ్ళారు. మండల బీసీ సంఘం అధ్యక్షుడు గుంజా గంగారావు ఆధ్వర్యంలో చంద్రాజుపాలెం గ్రామం నుంచి జయహో బీసీ సభకు తరలివెళ్లారు. బెల్లంకొండ టీడీపీ కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సర్పంచ్ జ్యోతి సముద్రం జెండా ఊపి వాహనాలను తరలించారు.

● మాచర్ల రూరల్, మార్చి 5 : టీడీపీ అధినేత నారా చంద్రబా బునాయుడు మంగళగిరిలో నిర్వహించిన జయహో బీసీ సభకు టీడీపీ నియోజకవర్గ నేతలు, బీసీ నేతలు అధిక సంఖ్యలో తరలివె ళ్లారు. నియోజకవర్గ పరిధిలోని మండలాల నుంచి మంగళవారం నే తలు మాచర్లకు చేరుకొని అనంతరం ప్రత్యేక వాహనాల్లో మంగళగి రికి వెళ్లారు. వీరిలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లి కార్జునరావు, తిక్కా కొండలు తదితరులు ఉన్నారు.

● పిడుగురాళ్ల, మార్చి 5: మంగళగిరి సమీపంలో జరిగిన జయహో బీసీ భారీ బహిరంగ సభకు గురజాల నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి బీసీ సంఘ నేతలు తరలివెళ్లారు. ప్రత్యేక వాహనాలలో ర్యాలీగా టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన బీసీ సంఘ నేతలు వేలాదిగా తరలివెళ్లారు. తురకా వీరస్వామి, వేముల ఆంజనేయులు, వల్లెపు రామకృష్ణ, బత్తుల శ్రీను, కుంచపు గంగరాజు, దేవళ్ల రాంబాబు, కామేశ్వరరావు, ఉసిరికాయల అంకారావు, యరగాని వెంకట్, నడికూడి వెంకటేశ్వరరావు, ఉసిరికాయల తిరుమల, జమ్మిశెట్టి రామకృష్ణ, తదితరులు వున్నారు.

● దాచేపల్లి, మార్చి 5 : జయహో బీసీ సభకు దాచేపల్లి మండలంలోని పలు గ్రామాల నుంచి బీసీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. మంగళగిరి సమీపంలో జరిగిన జయహో బీసీ సభకు మాజీ సీఎం చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్, నారా లోకేశ్, అచ్చెన్నాయుడు తదితరులు హాజరుకావడంతో దాచేపల్లి మండలం నుంచి అధిక సంఖ్యలో బీసీలు తరలివెళ్లారు.

● క్రోసూరు, మార్చి 5 : మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రత్యేకంగా వాహనాలు ఏర్పాటు చేసుకొని సుమారు వెయ్యి మంది బీసీ డిక్లరేషన్ సభకు తరలివెళ్ళినట్టు టీడీపీ నాయకులు తెలిపారు. క్రోసూరు ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద నుంచి వాహనాలు ర్యాలీగా మం గళగిరికి తరలివెళ్ళాయి. దొడ్లేరు, అనంతవరం, నాగవరం, అందు కూరు, విప్పర్ల, ఊటుకూరు, ఉయ్యందన గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు వెళ్ళారు. టీడీపీ బీసీ సెల్ నాయకు లు గాదె సూర్యనారాయణ, మల్లాల రామాంజనేయులు, తోకా వెంకట రావు, పిల్లకతుపుల రామయ్య, బత్తుల హనుమంతరావు, దుద్దుల యోహాన్, ఆది శ్రీను, కడప శ్రీను, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నలజాల సదాశివరావు, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి వేగుంట రాణి తదితరులు బీసీ డిక్లరేషన్ సభకు వెళ్ళిన వారిలో ఉన్నారు.



మాచర్ల నుంచి జయహో బీసీ సభకు వెళ్తున్న టీడీపీ, బీసీ నేతలు



సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పీఆర్కే

విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే పీఆర్కే

మాచర్ల రూరల్, మార్చి 5 : మండలంలోని గన్నవరంలో రూ.4.5 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేష న్‌ను మంగళవారం ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జడ్పీటీసీ మల్లుస్వామి, విద్యుత్ శాఖ ఏఈ రాంబాబు పాల్గొన్నారు.

● కారంపూడి, మార్చి 5: మండలంలోని మిర్యాలలో రూ.4.5 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్వహించిన 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టే షన్‌ను మంగళవారం ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభిం చారు. కారంపూడిలో రూ.5 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేయనున్న 11 కేవీ, ఎల్‌టి లైన్లు పునర్నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మిన సావిత్రి అల్లయ్య, మాజీ ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫీ, సర్పంచ్ ప్రమీలా తేజానాయక్, ఉప సర్పంచ్ నూరె అంకారావు, ట్రస్ట్ బోర్డు చైర్మన్ చల్ల ప్రసాద్, సొసైటీ చైర్మన్ నల్ల గురవారెడ్డి, కొమ్ము కౌసల్య, రామారావు, చింతల శ్రీనివాసరావు, చంద్రశేఖర్, పాతూరి రామిరెడ్డి, యూత్ కన్వీనర్ చంద్రశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● దుర్గి, మార్చి 5 : దుర్గిలో రూ.2 కోట్లతో నూతనంగా ఏర్పాటు చేయనున్న 11కేవీ, ఎల్‌టి లైన్ పునర్నిర్మాణ పనులకు మంగళవారం ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్ర మంలో వెలిదండి గోపాల్, శెట్టిపల్లి యలమంద, ఉన్నం వెంకటే శ్వర్లు, బొబ్బె నాగిరెడ్డి, గుండాల వెంకట్రామయ్య, రాయపాటి మాణిక్యం, నక్కనబోయిన గోవిందులు, కర్నాటి సుబ్బారావు, జంగా కొండలు, ఏఈ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


●వెల్దుర్తి, మార్చి 5: మండలంలోని శిరిగిరిపాడులో రూ.2.5 కోట్ల తో నూతనంగా ఏర్పాటు చేయనున్న 11కేవీ, ఎల్‌టి లైన్ ఏర్పాటుకు మంగళవారం ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంజీవరెడ్డి, లచ్చిరెడ్డి, గురుబ్రహ్మం, రామాంజిరెడ్డి, ఆచారి, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● రెంటచింతల, మార్చి 5 : మండలంలోని జెట్టిపాలెం, రెంటచి ంతల తదితర గ్రామాల్లో రూ.8.20 కోట్లు విలువ చేసే పనులకు ఎమ్మె ల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. జెట్టిపాలెం గ్రామంలో రూ.4.50 కోట్లు వ్యయమయ్యే విద్యుత్ సబ్ స్టేషన్‌ను, అలాగే రూ.20.08 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ ఆరోగ్య గ్రామీణ కేంద్రాన్ని ప్రారంభించారు. రెంటచింతల లో రూ.3.50 కోట్లతో 11 కేవీ విద్యుత్ లైన్లు, నూతన ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు తదితర వాటికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఎస్.నర్సిరెడ్డి, విద్యుత్ ఈఈ హరిబాబు, డీఈ శ్రీనివాసరావు, ఏఈ మస్తాన్ వలి, పంచాయతీరాజ్ డీఈ పాశం శ్రీనివాసరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ గొట్టం బ్రహ్మారెడ్డి, సర్పంచ్‌లు నాగమ్మ,పేర్ల చౌడమ్మ, ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ, ఉపాధ్యక్షుడు శౌరెడ్డి, మాజీ ఎంపీపీ చౌడేశ్వరీ, జిల్లా జేసీఎస్ కన్వీనర్ మోర్తల ఉ మ, సొసైటీ మాజీ చైర్మన్ ఎం.శ్రీనివాసులరెడ్డి, కట్టమూరి సోదరు లు, మాజీ సర్పంచ్ అల్లం ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రి పనులు త్వరగా పూర్తి చేయాలి : పీఆర్కే

ఈనెల 8న మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా కృష్ణానది ఒడ్డున గల సత్రశాలలో చేపట్టాల్సిన పనులన్నింటిని పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తేవాలని ఎమ్మెల్యే పీఆర్కే ఆదేశించారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్ బ్రహ్మారెడ్డి, వివిధ శాఖల అధికారులతో మంగళ వారం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ కృష్ణారెడ్డి, ఈవో నెమలిరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేంద్రారెడ్డి, ఎంపీడీవో శంకర్‌రావు, ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు, గుండా కిషోర్, ట్రస్ట్‌బోర్డు సభ్యులున్నారు.

టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా మహబూబ్



సయ్యద్ మహబూబ్

సత్తెనపల్లి, మార్చి 5 : టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా సత్తెనపల్లికి చెందిన సయ్యద్ మహబూబ్(మాబూ)ను టీడీపీ జాతీయ మాజీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నియమిస్తున్నట్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కే.అచ్చెన్నాయుడు మం గళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వుల కాపీని మాబూ విలేకరులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మ కంతో పదవి ఇచ్చిన చంద్రబాబునాయుడు, అచ్చెన్నాయుడుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్రంలో టీడీపీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తనకు పదవి ఇప్పించిన సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయ ణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో కన్నాను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తానని తెలిపారు.

కన్నాను గెలిపించండి : శిరిగిరి

నకరికల్లు, మార్చి 5 : సత్తెనపల్లి నియోజక వర్గ జనసేన, టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణను గెలిపించాలని జనసేన జిల్లా కార్యద ర్శి శిరిగిరి శ్రీనివాసరావు కోరారు. నకరికల్లు మండలం కుంకల గుంటలో మంగళవారం జనసేన నేతలు ఇంటింటికి తిరిగి కరపత్రా లను పంపిణీ చేశారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి కన్నాను గెలిపించా లని కోరారు. కార్యక్రమంలో బాదినీడి సుబ్బారావు, బత్తిన శ్రీనివాసరా వు, చేపూరి వెంకటేశ్వరరావు, అంచుల అనేష్ కుమార్, పసుపులేటి వెంకటస్వామి, జడ అనీల్, అడపాల ధర్మరాజు, శిరిగిరి రామారావు, శిరిగిరి మణికంఠ, గోపు శివయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కన్నా నాయకత్వంలో పని చేస్తాం : రజక సంఘం

సత్తెనపల్లి, మార్చి 5 : రానున్న ఎన్నికల్లో సత్తెనపల్లి నియోజకవ ర్గ టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ విజయం కోసం కృషి చేస్తా మని రజక సంఘం నాయకులు చామర్తి ఆంజనేయులు, బల్లగిరి నరసింహారావు, కురిచేటి శివయ్య, సత్తెనపల్లి కృష్ణ, శ్రీను, కురిచేటి నాసరయ్య, బలుసుపాటి వెంకయ్య తెలిపారు. టీడీపీ రజక సంఘా ల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో తిరిగి టీడీపీ అభ్యర్థి కన్నా విజయానికి కృషి చేస్తామన్నారు.

పోలియో చుక్కల కార్యక్రమం పరిశీలన

సత్తెనపల్లి రూరల్, మార్చి 5 : మండలంలోని గ్రామాల్లో జరుగు తున్న పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ పర్యవేక్షక బృంద వైద్యుడు డాక్టర్ కోటేశ్వరరావు మంగళవారం పరిశీ లించారు. మండలంలోని ధూళిపాళ్ళ పంచాయతీ పరిధిలోని భాగ్య నగర్ కాలనీ, కళ్ళం స్పిన్నింగ్ మిల్లులో పని చేస్తున్న కార్మికుల గృహా లను ఆయన సందర్శించారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారా, లేదా అని తల్లిదండ్రులను ఆరా తీశారు. పోలియో చుక్కలు వేసిన పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి గృహాల తలుపులపై ఉన్న మార్కింగ్‌ను పరిశీలించి ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట పీహెచ్‌సీ వైద్యులు ప్రదీప్, ఆరోగ్య విస్తరణ అధికారి పీ.శ్రీనివాసరావు, ఆరోగ్య సిబ్బంది సునీత, నటరాజ్, నవీన, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారులు ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలి

సత్తెనపల్లి, మార్చి 5 : నియోజకవర్గంలోని సెక్టోరియల్ అధికారు లు నిర్వహించాల్సిన విధులు, బాధ్యతల గురించి నియోజక వర్గం లో ఎన్నికల అధికారి మురళీకృష్ణ వివరించా రు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మంగళవారం సెక్టోరియల్ అధికారులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో నిర్వహించాల్సిన వివిధ విధుల గురించి తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రీ విజిల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన సమాచారా న్ని యాప్ ద్వారా అప్పటికప్పుడు తనకు తెలియజేయాలన్నారు. ఆయా మండలాల్లో పని చేసే పోలీసు అధికారులు కూడా ఎన్నికల్లో మద్యం, డబ్బు రవాణా జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలను అనుసరిస్తూ విధులు నిర్వహించాలన్నారు. ఇంకా వివిధ అంశాల గురించి ఆయన వివరిం చారు. సత్తెనపల్లి, నకరికల్లు, రాజుపాలెం, ముప్పాళ్ళ మండలాలకు చెందిన తహసీల్దార్లు, సెక్టోరియల్ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఎన్నికల అధికారి మురళీకృష్ణ

బీఎల్‌వోలకు శిక్షణ

పెదకూరపాడు, మార్చి 5 : పెదకూరపాడు తహసీల్దార్ కార్యాల య ప్రాంగణంలో మంగళవారం బీఎల్‌వోలకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈఆర్‌వో, డిప్యూటీ కలెక్టర్ అజయ్ కుమార్, తహసీ ల్దార్ జీవిగుంట ప్రభాకరరావు, అచ్చంపేట, బెల్లం కొండ, క్రోసూరు, అమరావతి మండలాల తహసీల్దార్లు, బీఎల్‌వోలు, శిక్షకులు పాల్గొన్నారు.

రైలు కిందపడి యువకుడి మృతి

పిడుగురాళ్ల, మార్చి 5 : స్థానిక ప్రజాశక్తినగర్ సమీపంలో రైలు కింద పడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి జరిగింది. పిడుగురాళ్లకు చెందిన షేక్ కరిముల్లా (20) రైలు కింద పడి మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పరామర్శ

సత్తెనపల్లి, మార్చి 5 : పట్టణంలోని 19వ వార్డుకు చెందిన చేవరి పెద్దమ్మాయి మంగళవారం మృతి చెందింది. సమాచారం తెలుసు కున్న గుంటూరు మాజీ మేయర్ కన్నా నాగరాజు ఆమె గృహానికి వెళ్ళి మృతదేహానికి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించా రు. ఆయన వెంట పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి

దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

సంప్ర|| 99854 11225 | 99854 01330
99854 01690 | 99854 77867



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్

జయహో బీసీ దెబ్బకు తాడేపల్లి ప్యాలెస్‌లో వణుకు

● మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్

అచ్చంపేట, మార్చి 5 : జయహో బీసీ దెబ్బకు తాడేపల్లి ప్యాలెస్‌లో వణుకు మొదలైందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. గుంటూరులోని ఆయన కార్యాలయం వద్ద మంగళవారం టీడీపీ నాయకులతో మాట్లాడారు. బీసీల సభలో బీసీల డిక్లరేషన్ చూసి తాడేపల్లి ప్యాలెస్‌లో వణుకుపుడుతుందన్నారు. అబద్ధాల కోరైన సీఎం జగన్‌రెడ్డి బీసీలకు చేసిన మోసాలు, వారిపై జరుపుతున్న దాడులు, అక్రమ కేసులు పెట్టడం, వారిని రాజకీయంగా అణగ దొక్కాలని ప్రయత్నించారన్నారు. ఇవన్నీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి శాపాలుగా మారతాయన్నారు. టీడీపీ అంటేనే బీసీలు.. బీసీలు అంటే తెలుగుదేశం పార్టీ కొమ్మాలపాటి అన్నారు. టీడీపీ బీసీలకు రక్షణ చట్టం కల్పించి వారిని అన్ని విధాలా ఆదుకుంటుందని తెలిపారు. బీసీల కొరకు టీడీపీ ప్రవేశ పెట్టిన పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని, ఆ పథకాలన్నీ తిరిగి పునరుద్ధరణ చేస్తామన్నారు. ఈ సమావేశంలో అర్తిమళ్ళ రమేష్, నందిగం ఆశీర్వాదం, బత్తుల శ్రీనివాసరావు, ప్రసాదు, వీ కోటయ్య, పొన్నెకంటి రవి, తిరువాయిపాటి ఆంజనేయులు, ఎస్‌కే కాసుల, బత్తుల గోపీ, పీసపాటి వెంకటేష్, రాచగుంట లక్ష్మయ్య, కొమ్మవరపు దిబ్బయ్య, సందెపోగు కిరణ్, కోట చంటి, చిలకా విజయ్, సందెపోగు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడిని నివారించాలి

సత్తెనపల్లి, మార్చి 5 : సత్తెనపల్లి నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడిని మం త్రి అంబటి రాంబాబు నివారించాలని టీడీపీ నేతలు అన్నారు. పట్టణంలోని ఎన్‌టీఆర్ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి ప్రారంభమైందన్నారు. పురపాలక సంఘంలో రెండు రోజులకు ఒకసారి తాగునీటిని సరఫరా చేస్తున్నా రన్నారు. కొన్ని ప్రాంతాల్లో పైపులైన్‌లు లేక పోవటంతో ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారన్నారు. నియోజక వర్గంలోని మరికొన్ని గ్రామాల్లో కూడా తాగు నీటి సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. మంత్రి రాంబాబు ఉపన్యాసాలు ఆపి నియోజక వర్గంలోని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ జానీ ఖాజావలి, నాయకులు దివ్వెల శ్రీనివాసరావు, తవ్వా హరనాథ్, గుజ్జర్లపూడి సురేష్, ఎస్.వెంకటరావు, షేక్ బాబు, షేక్ మౌలాలి తదితరులు ఉన్నారు.

జనసేన, టీడీపీ కూటమికి కాపునాడు సంపూర్ణ మద్దతు

అమరావతి, మార్చి 5 : రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని రానున్న ఎన్నికలలో జనసేన, టీడీపీ కూటమికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని కాపునాడు జిల్లా అధ్యక్షుడు పోలిశెట్టి వెంకట సత్యనారాయణ ప్రకటించారు. పెదకూరపాడు నియోజకవర్గంలోని ఐదు మండలాల కాపునాడు అధ్యక్షులకు మంగళవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో వారి సూచనల మేరకు కూటమికి మద్దతు తెలిపినట్లు ప్రకటించారు. గత ఎన్నికలలో కాపులను ఓటు బ్యాంక్‌గా ఉపయోగించుకుని వైసీపీ ప్రభుత్వం తమకు చేసింది ఏమిలేదని అన్నారు. కాపుల సంక్షేమానికి రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో అభివృద్ధి చెందేందుకు కాపునాడుపై నిర్ణయాన్ని తీసుకుందని అన్నారు. సమావేశానికి కాపు సంఘ నాయకులు పార్థసారథి అధ్యక్షత వహించారు. సమావేశంలో కాపునాడు నియోజకవర్గ అధ్యక్షుడు గరటా బాలకృష్ణ, మండలాల వారీగా బెల్లంకొండ అధ్యక్షుడు అసుల జగన్, పెదకూరపాడు అధ్యక్షుడు సిద్దంశెట్టి బుచ్చిబాబు, అమరావతి అధ్యక్షుడు డేగల నాగేశ్వరరావు, క్రోసూరు అధ్యక్షుడు మందాటి నారాయణ, అచ్చంపేట అధ్యక్షుడు పోలిశెట్టి సెంచయ్యతో పాటు టీడీపీ నాయకులు బి.వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు వాకా అఖిల్‌తో పాటు ఏ.వెంకటనారాయణ, ఎంపీ రమేష్, పుల్లారావు, పి.సాయిబాబు, వీరేంద్ర, ప్రదీప్, కె.వెంకటరమణ, రాయి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాపునాడు జిల్లా అధ్యక్షుడు వెంకటసత్యనారాయణ

టీడీపీ, జనసేన కూటమి అధికారం చేపట్టడం ఖాయం : మల్లెల

పెదకూరపాడు, మార్చి 5 : రాష్ట్రంలో టీడీపీ, జనసేన కూటమి అధికారం చే పట్టడం ఖాయమని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మల్లెల వెంకట చలప తిరావు అన్నారు. పెదకూరపాడులోని జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవా రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ నేతలు చౌకబారు మాటలకు స్వస్తి పలకాలని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గురించి, పొత్తులు, సీట్ల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని, ఎన్ని కుయుక్తులు పన్నినా టీడీపీ, జనసేన కలసి పోటీ చేస్తుందన్నారు. సమా వేశంలో జనసేన నాయకులు రామకృష్ణ, వాకా అఖిల్, శివ నాగేశ్వరరావు, సురే ష్, కందుల లక్ష్మీకాంత్, శాఖమూరి శ్రీనివాసరావు, ఎం.వీరభద్రరావు పాల్గొన్నారు.

నివేశన స్థలం కబ్జాపై దివ్యాంగుడి ఆందోళన

అచ్చంపేట, మార్చి 5 : మండలంలోని గ్రంధసిరి గ్రామంలో తన పూర్వీకుల ద్వారా సంక్రమించిన నాలుగున్నర సెంట్లు నివేశన ఖాళీ స్థలం కబ్జాకు యత్ని స్తున్నారని దివ్యాంగుడైన కిలారి సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. తెనాలి మండ లం బుర్రిపాలెంలో సుధాకర్ ఉంటుండగా గ్రంధసిరిలో పూర్వీకుల ద్వారా వచ్చి న సర్వే నెంబరు 340/ఏలో 4.20 సెంట్లు నివేశన స్థలం ఉండగా, గ్రంధసిరి గ్రా మానికి చెందిన అడుసుమల్లి లక్ష్మయ్య తండ్రి చంగయ్య పేరుతో సర్వే నెంబరు 340లో డాక్యుమెంట్లు ఉన్నాయి. ఈ స్థలం నాదంటూ లక్ష్మయ్య అధికారుల వద్ద అంటున్నాడని సుధాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష్మయ్యది, తనది వేర్వేరు సర్వే నెంబర్లు అని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవటం లేదని కన్నీటి పర్యంతమయ్యాడు. ఉన్నతాధికారులు కలుగజేసుకోవాలని కోరారు.

టీడీపీ కార్యకర్త గడ్డం సుబ్బారావు మృతి

అచ్చంపేట, మార్చి 5 : అచ్చంపేటకు చెందిన టీడీపీ కార్యకర్త గడ్డం సుబ్బారావు(60) గుండెపోటుతో మంగళ వారం మృతి చెందాడు. సుబ్బారావు వృత్తి రీత్యా టైలర్. కాని పనులు తగ్గటంతో టాపీ పనులకు వెళ్తున్నాడు. మృతునికి భార్య వెంకట రమణ, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్బారావు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. మృతుని కుటుంబానికి సానుభూతి తెలిపారు. రూ.5 వేల ఆర్థిక సహాయం బంధువులకు అందించారు. సంతాపం తెలిపిన వారిలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఎస్‌కే మాబూవలి, అందెల చిన మల్లికార్జునరావు, తెల్లపాటి లక్ష్మీనారాయణ, తాళ్ళూరి రాంబాబు, పల్లా వెంకటేశ్వర రావు, సుబ్బారావు, నరసింహారావు, గుడ్లూరి శ్రీనివాసరావు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

మహిళలకు రిజిస్ట్రేషన్ పట్టాలు అందజేత

క్రోసూరు, మార్చి 5 : మండలంలోని 2,430 మంది మహిళలకు ఇళ్ళ స్థలాలకు గాను రిజిస్ట్రేషన్ పట్టాలు అందజేసినట్టు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. క్రోసూరులో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ పట్టాలు అందించారు. ఆయనతో పాటు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

నేడు శంకర్ కంటి హాస్పటల్ ఉచిత వైద శిబిరం

ముప్పాళ్ళ మార్చి 5 : మండలంలోని చాగంటివారిపాలెం జగన్నా థస్వామి ఆలయ ప్రాంగణంలో శంకర్ కంటి హాస్పటల్ ఉచిత కం టి వైద శిబిరం బుధవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఏఎస్‌కేవి రంగారెడ్డి మంగళవారం తెలిపారు. శిబిరంలో కంటి శుక్ల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శస్త్ర చికిత్స చేయడం జరుగుతుందన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట



పారెళ్ళ సుబ్రమణ్యంను అభినందిస్తున్న పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

టీడీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడిగా పారెళ్ళ

వినుకొండ, మార్చి 5: వినుకొండ తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడిగా పారెళ్ళ సుబ్రమణ్యంను నియమించారు. నూతనంగా ఎంపికైన సుబ్రమణ్యంను తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మంగళవారం దుశ్శాలువాలతో అభినందించి, నియామక పత్రాన్ని అందచేశారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ సుబ్రమణ్యం పార్టీకి తొలినాటి నుంచి విశేష కృషిచేశారని, రానున్న రోజుల్లో సాంస్కృతిక విభాగానికి చెందిన కళాకారులతో కలిసి తెలుగుదేశం పార్టీ విజయానికి కష్టపడి పనిచేయాలని సూచించారు. అనంతరం ఆయను క్లస్టర్ ఇంచార్జి షేక్ జాని, బొంకూరి రోశయ్య, పత్తేపురం గాలయ్య, ముప్పూరి రాములు, గుంటుపల్లి సాంబయ్య, ఉప్పలపాటి బ్రహ్మంతో పాటు నియోజకవర్గ కళాకారులు సన్మానించారు.

టీడీపీ నాయకుడి మృతి.. పలువురి నివాళి



గోవిందరెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న అరవిందబాబు

రొంపిచర్ల, మార్చి 5: మండలంలోని రొంపిచర్ల గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు పల్లెల గోవిందరెడ్డి (56) అనారోగ్యంతో మంగళవారం మృతిచెందాడు. కాగా విషయం తెలుసుకున్న పలువురు టీడీపీ నాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ చదలవాడ అరవిందబాబు, టీడీపీ డాక్టర్స్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, డాక్టర్ కడియాల లలితసాగర్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు నల్లపాటి రాము, గోనుగుంట్ల కోటేశ్వరావు, డాక్టర్ కోడెల శివరామకృష్ణలు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మండల టీడీపీ అధ్యక్షుడు పులుకూరి జగ్గయ్య, కార్యదర్శి పల్లెల నాగిరెడ్డి, మాజీ ఎంపీపీ మొండితోక రామారావు, తెలుగు యువత మండల అధ్యక్షుడు గాడిపర్తి సురేష్, కల్లి మల్లారెడ్డి, మాదినీడి అంజయ్య, నెల్లూరి శ్రీనివాసరావు, మండలపు వెంకటరత్నం, పెద్దినీడి వెంకట సుబ్బారావు తదితరులు నివాళులర్పించారు.

ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి సంతాపం

పల్లెల గోవిందరెడ్డి మృతదేహాన్ని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట పలువురు వైసీపీ నాయకులు ఉన్నారు.

ఎంపీ కృష్ణ దేవరాయలు నివాళి

రొంపిచర్ల, మార్చి 5: టీడీపీ నాయకుడు పల్లెల గోవిందరెడ్డి మృతదేహాన్ని మంగళవారం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబానికి నిత్యావసర వస్తువులను అందచేస్తున్న శివశక్తి లీలాఫౌండేషన్ చైర్మన్ లీలావతి, టీడీపీ నాయకులు

అగ్ని బాధిత కుటుంబాలకు సాయం

బొల్లాపల్లి, మార్చి 5: మండలంలోని కనమలచెరువులో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్నికి ఆహుతైన పూజల వెంకటేష్ కుటుంబానికి పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సతీమణి గోనుగుంట్ల లీలావతి మంగళవారం అగ్ని బాధితులకు వంట సామగ్రి, దుస్తులు, బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో గోవిందునాయక్, పెమ్మసాని నాగేశ్వరరావు, తిప్పిశెట్టి వెంకటేశ్వర్లు, ఆళ్ళ మన్నెయ్య, హనుమానాయక్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

● వినుకొండ టౌన్: ఇళ్లు కాలిపోయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకుని, ఇంటిని నిర్మించి ఇవ్వాలని శివశక్తి లీల ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల పిట్టబండ ఎస్సీ కాలనీకి చెందిన తంబళ్ళ వీరాంజనేయులు నివాసగృహం షార్టు సర్క్యూట్ కారణంగా కాలిపోయింది. బాధిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు సతీమణి లీలావతి చేతుల మీదగా ఆ కుటుంబానికి దుస్తులు, వంటసామగ్రి, నిత్యావసర వస్తువులు అందచేశారు.

● వినుకొండ: మండలంలోని నీలగంగవరంలో షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఇల్లు కాలిపోయిన బాధిత కుటుంబానికి జనసేన పార్టీ సమన్వయకర్త నాగశ్రీను సంఘటనా ప్రాంతానికి చేరుకొని పరామర్శించారు. అనంతరం ఆ కుటుంబానికి రూ.10వేలు ఆర్థికసాయాన్ని అందించారు.

ప్రొఫెసర్ సాయిబాబాపై కేసు కొట్టేయటంపై హర్షం

నరసరావుపేట టౌన్, మార్చి 5: ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా కేసు ముంబై హైకోర్టు కొట్టేయటంపై ప్రజా సంఘాల నాయకులు మంగళవారం నరసరావుపేటలో ఎన్‌జీవో హోమ్‌లో హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా జైలులో మగ్గుతున్న ఆదివాసులను, సామాజిక కార్యకర్తలు, ఉద్యమకారులను కూడా వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎం నాయకులు వెంకటేశ్వరరావు, జీ రామకృష్ణ, షేక్ మస్తాన్‌వలి, పౌరహక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శిఖినం చిన్న, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో బంగారు తల్లి

నూజెండ్ల, మార్చి 5: స్థానిక కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు బంగారు తల్లి కార్యక్రమంలో భాగంగా మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. బాలికల్లో హిమోగ్లోబిన్ స్థాయిని నిర్ధారించేందుకు పరీక్షలు నిర్వహించి బంగారు తల్లి హెల్త్ కార్డుల్లో నమోదు చేశారు. వైద్య శిబిరంలో 150 మంది విదార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

జడ్పీ పాఠశాలకు ఫ్యాన్‌లు వితరణ



హెచ్‌ఎం సుభానీకి ఫ్యాన్‌లు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

రొంపిచర్ల, మార్చి 5: మండల కేంద్రమైన రొంపిచర్ల జడ్పీ పాఠశాలకు పూర్వ విద్యార్థులు మంగళవారం 12 ఫ్యాన్‌లు బహూకరించారు. హెచ్‌ఎం సుభానీ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు సేవా దృక్పథంతో సాయం అందించటం అభినందనీయమన్నారు. పాఠశాల అభివృద్ధికి ఇక్కడ చదివిన విద్యార్థులు తోడ్పాటు అందించాలన్నారు. రూ.17వేలు విలువ చేసే ఫ్యాన్‌లను అందజేశారు. క్విజ్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ రామిరెడ్డి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు హుస్సేన్, వెంకట్, నాగేశ్వరరావు, తిమ్మరాజు, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ది గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
ప్రధాన కార్యాలయము: 3/2, బ్రాడీపేట, గుంటూరు-522002.

ఆసక్తి వ్యక్తం చేయుటకు ఆహ్వానము

భవన నిర్మాణ రంగంలో మూడు సంవత్సరములు అనుభవం కలిగిన కాంట్రాక్టర్ల నుండి చిలకలూరిపేటలో మా బ్యాంక్‌కు గల సొంత స్థలంలో ప్లాను ప్రకారం భవన నిర్మాణము చేయుటకు ధరఖాస్తులను ఆహ్వానించుచున్నాము.

అర్హత కలిగిన కాంట్రాక్టర్‌లు వారి GST సర్టిఫికేట్, ఇన్‌కం ట్యాక్స్ రిటర్న్స్ కాపీతో ధరఖాస్తును 22-03-2024 తేది లోపు ఈ క్రింద ఉదహరించిన చిరునామాకు సమర్పించవలెను.

\- ది చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

చిరునామా
ది చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ది గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, 3/2, బ్రాడీపేట, గుంటూరు-522002, సెల్: 8008499004, ఇ-మెయిల్: gcubceo@gunturub anbank.org

రివర్స్ టెండరింగ్‌తో పనుల నిలిపివేత



గాయత్రినగర్‌లో నిరుపయోగంగా ఉన్న తాగునీటి పైపులైన్ కోసం తెచ్చిన పైపుల వద్ద జీవీ సెల్ఫీ

- వినుకొండ తాగునీటి పథకానికి నిధులు తెచ్చాం
- పనులు పూర్తిచేయడంలో ఎమ్మెల్యే బొల్లా విఫలం
- కమీషన్లకు కక్కుర్తిపడి కాంట్రాక్టర్లకు బెదిరింపులు
- నిరుపయోగంగా మారిన శాశ్వత తాగునీటి పథకం
- పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఆంజనేయులు

వినుకొండ, మార్చి 5: వినుకొండ పట్టణంలో శాశ్వత తాగునీటి పథకానికి నిధులు తెస్తే రివర్స్ టెండరింగ్‌ల పేరుతో పనులు నిలిపివేశారని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విమర్శించారు. పట్టణంలోని ఎన్ఎస్‌పీ కాలనీ, గాయత్రీనగర్‌లలో నిలిచిపోయిన శాశ్వత తాగునీటి పథకం ఓవర్‌హెడ్‌ట్యాంక్‌లు, నిరుపయోగంగా ఉన్న పైపులైన్ సామాగ్రిని మంగళవారం జీవీ ఆంజనేయులు సందర్శించి సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ పాలనలో తాము పల్నాడు ప్రాంతంలోని పట్టణాల్లో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు అంచనాలు తయారు చేయించి అప్పటి కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడు దృష్టికి తీసుకెళ్లి చంద్రబాబునాయుడు సహకారంతో వినుకొండ, మాచర్ల, పిడుగురాళ్ల మున్సిపాలిటీలకు రూ.381కోట్లు నిధులను విడుదల చేయించి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పేరుతో పనులు నిలిపివేశారని అన్నారు. వినుకొండ పట్టణానికి రూ.161కోట్ల నిధులతో శాశ్వత తాగునీటి పథకానికి పనులు చేయాల్సి ఉండగా పైపులైన్, ఓవర్‌హెడ్‌ట్యాంక్‌ల నిర్మాణానికి పనులు జరుగుతుండగా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కమిషన్‌లకు కక్కుర్తిపడి కాంట్రాక్టర్లను ఇబ్బంది పెట్టడం బిల్లులను నిలిపివేయడంతో కాంట్రాక్టర్లు ఎక్కడిపనులు అక్కడే నిలిపివేయడంతో పైపులైన్ నిర్మాణపనులు నిరుపయోగంగా మారాయన్నారు. ఏడాదిలో పూర్తి చేయాల్సిన శాశ్వత తాగునీటి పథకానికి తూట్లు పొడిచారని ఎద్దేవా చేశారు. శాశ్వత తాగునీటి పథకానికి ఏషియన్ బ్యాంక్ నిధులు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం వాటా చెల్లించకుండా పట్టణ ప్రజలను మోసం చేసిందన్నారు. ఎమ్మెల్యే స్వార్థానికి తాగునీటి పథకం పనులు నిలిచిపోయి దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ప్రజలకు కలగా మిగిలిపోయిందని, శాశ్వతంగా పరిష్కరించాలనే తపనతో రూ.161కోట్లు నిధులు తెస్తే పనులు పూర్తిచేయడం చేతకాని దద్దమ్మ ఎమ్మెల్యే అన్నారు. చెరువు పూడిక పేరుతో రూ.20లక్షలు ఖర్చుచేసి, రూ.40లక్షలు కాజేసి మురుగునీరు ఇస్తూ తాగునీటి సమస్యను పరిష్కరించానని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. శాశ్వత తాగునీటి పథకం వైసీపీ ప్రభుత్వంతో సాధ్యం కాదని, రానున్న టీడీపీ జనసేన ప్రభుత్వంలో రెండేళ్లల్లో పూర్తిచేసి స్వచ్ఛమైన తాగునీటి ప్రజలకు సరఫరా చేసి శాశ్వత తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా బొల్లా స్పష్టం చేశారు. ఆయనతో పాటు టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్, పి.వి.సురేష్, పల్లమీసాల దాసయ్య వంకాయలపాటి పేరయ్య, దస్తగిరి, కౌన్సిలర్లు వాసిరెడ్డి లింగమూర్తి, పులి నాగరాజు, గంధం సుబ్బారావు, సోమేపల్లి శ్రీనివాసరావు, తూమాటి కాశీ, జిమ్‌జానీ తదితరులు పాల్గొన్నారు.



అర్థంతరంగా నిలిచిన ట్యాంక్ నిర్మాణ పనులను చూపుతున్న జీవీ

కోటప్పకొండకు మునిసిపాల్టీ ప్రభ



మునిసిపాల్టీ నిర్మించిన ప్రభ

నరసరావుపేట, మార్చి 5: కోటప్పకొండ శ్రీత్రికోటేశ్వరస్వామి తిరునాళ్ళకు నరసరావుపేట పురపాలక సంఘం ప్రభ నిర్మించింది. దశాబ్దాలుగా ఈ ఆనవాయితీని కొనసాగిస్తున్నారు. మునిసిపల్ కార్యాలయంలో నిర్మించిన ప్రభ వద్ద మునిసిపల్ కమీషనర్ సీ రవిచంద్రారెడ్డి, డీఈ శ్రీనివాసరావు, టీపీవో నరసింహారావు, మునిసిపల్ అధికారులు మంగళవారం జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఏకాదశి బుధవారం ప్రభ కోటప్పకొండకు చేరుకుంటుంది.

చిలకలూరిపేటలో వైసీపీ శ్రేణుల ఆత్మీయ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్


చిలకలూరిపేట, మార్చి 5: స్థానిక వెంకటేశ్వర ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మంగళవారం వైసీపీ శ్రేణుల ఆత్మీయ సమావేశాన్ని చిలకలూరిపేట నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నరసరావుపేట వైసీపీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ పీ అనీల్ కుమార్ యాదవ్, ఎంఎల్‌సీ మర్రి రాజశేఖర్ పాల్గొన్నారు. వారిద్దరు ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతక ముందు అనీల్ కుమార్ యాదవ్‌కు ఘనంగా స్వాగతం పలికి పోలిరెడ్డిపాలెంలో ఉన్న గంగమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనీల్ కుమార్ యాదవ్, రాజేష్ నాయడు మర్రి రాజశేఖర్ గృహం వద్దకు వెళ్ళి ఆయనతో కలసి ఆత్మీయ సమావేశానికి విచ్చేశారు.

నమోదైన కేసుల వివరాలు అందజేయాలి: జీవీ

నరసరావుపేట లీగల్, మార్చి 5: తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై నమోదైన కేసుల వివరాలు అందజేయాలని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో ఎస్పీ వై రవిశంకర్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ టీడీపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలపై చాలా కేసులు పెట్టారన్నారు. అసలు ఎన్నికేసులు ఉన్నాయో అర్థంకాని పరిస్థితి ఉందన్నారు. కేసులు ఫైల్ చేస్తున్నారని, దానిమీద నోటీసులు ఇవ్వడం లేదని, కేసులు గోప్యంగా ఉంచుతున్నారని చెప్పారు. దానికోసం చంద్రబాబునాయుడు, నారా లోకేశ్ డీజీపీకి లేఖరాశారని, ఏ పోలీసు స్టేషన్‌లో ఎన్ని కేసులు ఉన్నాయి, జిల్లాల వారీగా వివరాలు కావాలని కోరామన్నారు. ఎన్నికల అఫిడవిట్‌లో ఈ విషయాలు తెలియచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన వెంట టీడీపీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు చంద్రా ఆంజనేయులు, రామినేని ప్రసాదు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, గోనుగుంట్ల శ్రీనివాసరావు, అక్కయ్య తదితరులు ఉన్నారు.

అంజిరెడ్డి హాస్పటల్‌లో 13మందికి కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు

నరసరావుపేట లీగల్, మార్చి 5: పట్టణంలోని డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్‌లో పుట్టుకతో మూగ, చెవిటి పిల్లలకు ఉచితంగా ఆరోగ్యశ్రీ, సీఎం రిలీఫ్‌ఫండ్‌ల ద్వారా 13మంది పిల్లలకు కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలు ఒకేసారి నిర్వహించినట్టు వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాసరెడ్డి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వైద్యశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకేసారి 13మంది పిల్లలకు ఈ సర్జరీ చేయటం రెండు తెలుగు రాష్ట్రాల్లో రికార్డు అని తెలిపారు. ఈ సర్జరీ నిర్వహించిన డాక్టర్ ఏపూరి రాజేష్ మాట్లాడుతూ 12గంటల పట్టే ఒక్కొక్క సర్జరీ ఒక గంటలో పూర్తి చేశామన్నారు. వీటితో తమ వైద్యశాలలో 50మంది పిల్లలకు పూర్తి స్థాయిలో ఇంప్లాంట్‌లు అమర్చామన్నారు. కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



తిపురాంతకం వడ్డెర అన్నదాన సత్రానికి బియ్యం తరలిస్తున్న వడ్డెర సంఘం నాయకులు

అన్నదానానికి 12 క్వింటాల బియ్యం వితరణ

వినుకొండ, మార్చి 5: ఈ నెల 8 తేదీన మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని వినుకొండ మండలం తిమ్మాయిపాలెం గ్రామనికి చెందిన పల్లెపు వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులతోపాటు, మరికొంతమంది కలిసి తిపురాంతకం వడ్డెర సంఘం సత్రానికి 12క్వింటాల బియ్యం మంగళవారం అందచేశారు. ఈ సందర్భంగా సత్రం అధ్యక్షుడు దేవాన్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ పండుగ సందర్భంగా దేవాలయానికి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వడ్డెర సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

తాగునీటి గురించి మాట్లాడే అర్హత జీవీకి లేదు: ఎమ్మెల్యే బొల్లా

వినుకొండటౌన్, మార్చి 5: వినుకొండ తాగునీటి గురించి మాట్లాడే అర్హత మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుకు లేదని స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జీవీ ప్రతిరోజూ ప్రచారానికే రూ.161కోట్లు మంచినీటి పథకానికి తెచ్చానని చెబుతున్నారని, ఇప్పటికే పట్టణంలో పైపులైన్ వేశామని, బిందెల సంస్కృతి తొలగించామని, మూడు స్టోరేజీ ట్యాంక్‌లు కడుతుంటే ఓర్వలేకనే జీవీ అసత్య ప్రచారాలతో పనులు ఆపారన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ అమ్మిరెడ్డి అంజిరెడ్డి, వెంకటరామిరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నబ్బాయి, జడ్పీ కోఆప్షన్ మెంబరు స్వెనోమ్ తదితరులు ఉన్నారు.

శైవక్షేత్రాలకు ఆర్టీసీ బస్సులు

వినుకొండటౌన్, మార్చి 5: ఈ నెల 8వ తేదీన మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని శైవక్షేత్రాలకు వెళ్లే భక్తుల కోసం వినుకొండ ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ డీఎం కోటేశ్వరరావునాయక్ మంగళవారం తెలిపారు. వినుకొండ నుంచి కోటప్పకొండకు వెళ్లేందుకు భక్తులకు 43బస్సులు, శ్రీశైలంకు13, త్రిపురాంతకానికి7, మన్నేపల్లికి 4 బస్సులు సాధారణ చార్జీలతో నడపనున్నట్లు ఆయన తెలిపారు. శైవక్షేత్రాలకు వెళ్లే భక్తులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు.

ఆసరా నగదు ఇచ్చాకే బయోమెట్రిక్ వేయించండి: ఏపీఎం

'ఆంధ్రజ్యోతి'కి స్పందన

శావల్యాపురం, మార్చి 5: వైఎస్సార్ ఆసరా నగదును ప్రభుత్వం జమచేసిన తరువాత, డ్వాక్రా మహిళల వ్యక్తిగత ఖాతాలకు నగదు బదిలీ చేశాకే వారితో బయోమెట్రిక్ వేయించాలని ఏపీఎం గుమ్మడిల్లి వాసుబాబు వీవోఏలను ఆదేశించారు. ఆంధ్రజ్యోతి పత్రికలో మంగళవారం ప్రచురితమైన 'ఆసరా డబ్బులివ్వకుండానే లబ్ధిదారులతో వేలిముద్రలు' అన్న కథనానికి స్పందించిన ఏపీఎం వీవోఏలతో సమావేశాన్ని నిర్వహించి నగదు ఇవ్వకుండా బయోమెట్రిక్ వేయించిన వీవోఏలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆర్టీసీ డిపోలో రామ్మోహన్‌రావుకు ఘన నివాళి

వినుకొండ టౌన్, మార్చి 5: నేషనల్ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపకుడు, రాజీవ్‌రత్న అవార్డు గ్రహీత, కార్మికరత్న పి.రామ్మోహన్‌రావు 19వ వర్ధంతి కార్యక్రమాన్ని ఎన్ఎంయూ ఆధ్వర్యంలో స్థానిక డిపో ఆవరణలో మంగళవారం నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి యూనియన్ గౌరవాధ్యక్షుడు ఆర్.శ్రీను పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ ముప్పాళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ రామ్మోహన్‌రావు ఆర్టీసీని ప్రైవేటుపరం కాకుండా కాపాడారన్నారు. కార్యక్రమంలో హనుమానాయక్, సౌభాగ్యరాజు, నీలిమ, వైఎస్.రావు, కేఆర్‌కే రావు, గ్యారేజీ సెక్రటరీ రాఘవ, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు కె.హనుమయ్య, మస్తాన్, వి.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంఘం ఉపాధ్యక్షుడు ఘంటా జగన్నాథరావు మృతి

చిలకలూరిపేట, మార్చి 5: పట్టణ ప్రముఖుడు, చిలకలూరిపేట విద్యా సంఘం ఉపాధ్యక్షుడు ఘంటా జగన్నాథరావు మంగళవారం సాయంత్రం పట్టణంలోని పండరీపురంలో మృతి చెందారు. గత కొద్ది రోజులుగా ఆయన అస్వస్థులుగా ఉన్నారు. శ్రీశైలంలోని కాకతీయ కమ్మ సత్రం ఉపాధ్యక్షుడిగా కూడా ఆయన వ్యవహరించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఆయన మృతి వార్త తెలియటంతో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, చిలకలూరిపేట విద్యా సంఘం నిర్వాహకులు తేళ్ళ సుబ్బారావు, కుమార్, బేతంచర్ల రామకోటేశ్వరరావు, చెరుకూరి కాంతయ్య, డీ బంగారుబాబు తదితరులు ఆయన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. బుధవారం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.



రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న ఈఆర్‌వో నారదముని

వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

చిలకలూరిపేట, మార్చి 5: చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం ఓటరు నమోదు అధికారి (ఈఆర్‌వో) బీ నారదముని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1500లకు పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ బూత్‌లు పట్టణ పరిధిలో రెండు ఉన్నట్టుగా గుర్తించామని తెలిపారు. పురుషోత్తమపట్నం, గుర్రాల చావిడి ప్రాంతాల్లో ఉన్న 136, 163 పోలింగ్ బూత్‌లకు అదనంగా మరో రెండు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేస్తున్నట్టుగా ఆయన తెలిపారు. మిగతా ఎక్కడా కూడా పోలింగ్ కేంద్రాల్లో మార్పులు చేయటం లేదన్నారు.

ఎన్నికలు సక్రమంగా నిర్వహించాలి

● నాదెండ్ల: రాబోయే సార్వత్రిక ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు బీఎల్‌వోలు తదితరులు కృషి చేయాలని చిలకలూరిపేట నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిటర్నింగ్ అధికారి బీ నారదముని పేర్కొన్నారు. చుండి రంగనాయకులు ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 85ఏళ్లు పైబడిన వృద్ధులతో పాటు వికలాంగులకు నోటిఫికేషన్ విడుదలైన ఐదు రోజుల్లోగా ఇంటి వద్దనే ఓటు వేసుకునేందుకు నమోదు చేయాలన్నారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి: 99854 11226, 99854 11220
99852 07026

బంగాళాఖాతం ఒడ్డున జగన్ బడాయి మాటలు

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, మార్చి 5: ఈసారి సీఎంగా విశాఖలో ప్రమాణ స్వీకారం చేస్తానంటూ బంగాళాఖాతం ఒడ్డున బడాయి మాటలు చెపుతున్నారని తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. పట్టణంలోని 35, 36 వార్డుల్లో జరిగిన బాబు షూరిటీ భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి ఇంటింటికి తిరిగి మినీ మేనిఫెస్టోలోని సూపర్ - 6 పథకాలను వివరించి కరపత్రాలను పంచిపెట్టారు. అనంతరం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి మూడు రాజధానులంటూ సీఎం జగన్ ప్రజలను మోసం చేస్తున్నాడన్నారు. ఎన్నికల ముందేమో అమరావతిలో ఇల్లు కూడా కట్టుకున్నానని, రాజధాని ఇక్కడే ఉంటుందని నమ్మబలికి ప్రజల ఓట్లు దండుకొని వారిని నిలువునా మోసంచేసిన చరిత్ర జగన్‌రెడ్డిదన్నారు. ఇప్పుడు ఎన్నికల సమయం వచ్చేసరికి విశాఖ వచ్చేస్తున్నానని చెప్పి జనం చెవులో పూలు పెడుతున్నారని, ఓడిపోయాక విశాఖలో కాదు జగన్ ఉండేది చంచల్‌గూడ జైల్లో అని ఆయన అన్నారు. జనసేన నేత తోట రాజా రమేష్ మాట్లాడుతూ నాడు అభివృద్ధి, సంక్షేమం జోడు గుర్రాలైతే నేడు అవినీతి, అరాచకం కవల పిల్లలుగా భయానక వాతవరణాన్ని సృష్టిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పఠాన్ సమద్ ఖాన్, మద్దుమాల రవి, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రత్తిపాటి శరత్ అరెస్టు దుర్మార్గం

● లింగారావుపాలెంలో నిరసన

లింగారావుపాలెం (యడ్లపాడు), మార్చి 5: మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్‌ను అరెస్టు చేయడం దుర్మార్గం అని టీడీపీ నాయకులు విమర్శించారు. శరత్ అరెస్టును నిరసిస్తూ సోమవారం రాత్రి మండలంలోని లింగారావుపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి కొవ్వొత్తులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ శరత్‌ని విడుదల చేసేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కట్టా శ్రీహరిరావు, నంబూరి కృష్ణారావు, కనపర్తి లక్ష్మీప్రసాద్, కనపర్తి శ్రీధర్, గ్రామపార్టీ అధ్యక్షుడు సుధీర్, తోకల సాంబశివరావు, తోకల రాజేష్, తోకల సుబ్బారావు, రావిపాటి అజయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన వారితో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

వైసీపీకి ఓటు రాష్ట్ర భవిష్యత్తుకు చేటు

● మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, మార్చి 5: రానున్న ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి ఓటు వేస్తే రాష్ట్రాన్ని, పిల్లల భవిష్యత్‌ను నాశనం చేసిన వారవుతారని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న వైసీపీని తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. చిలకలూరిపేట మండలం వేలూరు ఎస్సీ కాలనీకి చెందిన 40కుటుంబాలు సోమవారం రాత్రి వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వేలూరు గ్రామానికి చెందిన కొండ్రగుంట శ్రీనివాసరావు, కట్టా వేణు కుమార్, బొంతా వేణు, దొప్పలపూడి రాజేష్, పొలకట జోషి, చిలుకూరి హనుమంతరావు, షేక్ రజాక్, మువ్వా శ్రీనివాసరావు, బొంతా బాలకృష్ణ ఆధ్వర్యంలో వారంతా టీడీపీలో చేరారు. పట్టణంలో జరిగిన ఒక కార్యక్రమంలో వారికి ప్రత్తిపాటి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ అసమర్థ పాలన నచ్చక టీడీపీలో చేరినట్టు వారు వివరించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఈ అరాచక ప్రభుత్వ పాలనలో స్వేచ్ఛను, మాట్లాడే హక్కును కోల్పోయారని ఆవేదన వ్యక్తంచేశారు. దళితులపై వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. దళితుల ఆస్తులు కొల్లగొట్టి వైసీపీ నాయకులు పబ్బం గడుపుతున్నారన్నారు. తెలుగుదేశం, జనసేన కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రానికి స్వర్ణయుగం రానుందన్నారు. పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని ప్రత్తిపాటి అన్నారు.

క్రీడల్లో సీఆర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులతో వేణు

నాదెండ్ల, మార్చి 5: మండలంలోని గణపవరంలోని చుండి రంగనాయకులు కళాశాలకు చెందిన విద్యార్థులు క్రీడల్లో ప్రతిభ చూపారు. ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో జరిగిన అంతర్ విశ్వవిద్యాలయాల సాఫ్ట్‌బాల్ పోటీల్లో కళాశాల జట్టు ప్రథమ స్థానం సాధించింది. వరసగా తొమ్మిదోసారి ఈ జట్టు ప్రథమ స్థానాన్ని సాధించి రికార్డు నెలకొల్పింది. అదేవిధంగా ఎంఏఎం ఫార్మసీ కళాశాల చైర్మన్ శేషగిరిరావు తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నెలకొల్పిన రోలింగ్ ట్రోఫీని కూడా రెండవసారి గెలుచుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎం.ప్రేమ్‌కుమార్, బీ సాగర్, ఏ సంజయ్ బాబు, కే కుమార్ బాబు, ఎం రంజిత్‌లను విశ్వ విద్యాలయ జట్టుకు ఎంపిక చేశారు.



అన్నదానం చేస్తున్న టీడీపీ నాయకులు

ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నదానం

చిలకలూరిపేట అర్బన్, మార్చి 5: పట్టణంలోని కల్యాణి సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్న క్యాంటీన్ సేవలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఈ అన్న క్యాంటీన్ ద్వారా 644మంది నిరుపేదలకు, వలస కూలీలకు భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకుడు షేక్ కరీం, తూబాడు సుభానీ, టైలర్ ఖాజావలి, షేక్ అన్సర్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు తదితరులు పాల్గొని స్వచ్ఛందంగా సేవలు అందించారు.

కొత్త నాగిరెడ్డిపల్లిలో వైద్య శిబిరం

నూజెండ్ల, మార్చి 5: మండలంలోని కొత్తనాగిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం వైద్య సిబ్బంది శిబిరం ఏర్పాటుచేసి రోగులకు వైద్య సేవలు అందజేశారు. గ్రామంలో జ్వర పీడితులు అధికంగా ఉండటంతో రక్త నమూనాలు స్వీకరించి మలేరియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్టు ఐనవోలు వైద్యాధికారి ఎస్‌కే వహీరా రెహ్మాన్ తెలిపారు. ఇంటింటికి తిరిగి జ్వరంతో బాధ పడుతున్న వారి వివరాలు తెలుసుకొనేందుకు సర్వే చేశారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ బాలస్వామి, హెల్త్ అసిసిస్టెంట్ కే వెంకటరావు, వైద్య సిబ్బంది వీ సురేష్, మేరీవాణి, జీ వెంకట రమణ, ఆషా వర్కర్లు అనురాధ, మూర్తమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

'రాక్షస పాలనను తలపిస్తున్న జగన్'

చిలకలూరిపేట అర్బన్, మార్చి 5: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పరిపాలన రాక్షస పాలనను తలపిస్తోందని నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన నాయకులు ఆరోపించారు. మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్ అక్రమ అరెస్టును నిరసిస్తూ పట్టణంలోని 32వ వార్డు శాంతినగర్‌లోని శాంతి నిలయం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శరత్ త్వరగా జైలు నుంచి విడుదల కావాలని ప్రార్థించారు. ప్రతిపక్ష పార్టీల నాయకులను టార్గెట్ చేయటం, బెదిరించటం, లొంగకపోతే కేసులు పెట్టడం అధికార పార్టీకి మామూలైందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన, టీడీపీ సమన్వయకర్తలు తోట రాజారమేష్, నెల్లూరి సదాశివరావు తదితరులు పాల్గొన్నారు.